

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 205 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 27 - డిసెంబర్- 2024

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba

## పసిడి పరుగో పరుగు.. ఏడాదికాలంలో 30 శాతం వరకు పెరిగిన ధరలు



2025లో పెద్దగా మార్పుండదంటున్న విశ్లేషకులు

న్యూఢిల్లీ, : బంగారం ధగధగ మెరుస్తున్నది. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు ఏర్పడటంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో ప్రస్తుతేడాది ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.

## ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, యాప్ సేవల్లో అంతరాయం..




తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేక పోతున్నామంటూ పేర్కొంటున్నారు

మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం కలగడం ఈ నెలలో ఇది రెండో సారి.

రైల్వే టికెట్ల బుకింగ్ కోసం ఏర్పాటైన ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. మెయింటెనెన్స్ కారణంగా

## బీజేపీ గూటికి చేరిన విశాఖ డెయిరీ ఛైర్మన్



రాజమహేంద్రవరంలో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో బీజేపీలో చేరిన ఆడారి ఆనంద్ కుమార్

పది మంది విశాఖ డెయిరీ డైరెక్టర్లు, మద్దతుదారులతో పార్టీలో చేరిక

ఇటీవలే వైసీపీకి రాజీనామా చేసిన ఆడారి ఆనంద్ కుమార్

ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన విశాఖ డెయిరీ చైర్మన్, ప్రముఖ వాణిజ్య వేత్త ఆడారి ఆనంద్ కుమార్ బీజేపీ గూటికి చేరారు. పది మంది డైరెక్టర్లు,

## తెలంగాణలో ఇవాళ, రేపు మోస్తరు వర్షాలు..!




- రాష్ట్రంలోని పలు చోట్ల చల్లని గాలులు వీస్తూ, వర్షాలు కురుస్తున్నాయి.
- రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గురు, శు క్రవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- రానున్న 24 గంటల్లో ఇది క్రమంగా బలహీన పడుతోందని ఏపీ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమైంది. రాష్ట్రంలోని పలు చోట్ల చల్లని గాలులు వీస్తూ, వర్షాలు కురుస్తున్నాయి.

# స్వర్ణాంధ్రకు చేయూతనివ్వండి





మోదీకి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి

ఏపీ విజన్ డాక్యుమెంట్ ప్రధానికి అందజేత

అమిత్‌షా, నిర్మల, నడ్డా, కుమారస్వామి, అశ్వినీ వైష్ణవ్‌తో వేర్వేరుగా భేటీ

అమరావతి, : స్వర్ణాంధ్ర విజన్-2047ను సాకారం చేసేందుకు అన్ని విధాలా సాయం అందించాలని ప్రధాని మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిందన్నారు. ఐదేళ్లలో రావలసిన రెవెన్యూ లోటు గ్రాంటును మూడేళ్లలోనే వాడేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేకంగా ఆర్థిక సాయం అందించాలని అభ్యర్థించారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా తమ వంతుగా రాష్ట్రప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను, వాటిని చేరుకునేందుకు సిద్ధం చేసిన ప్రణాళికలను, ఆలోచనలను ప్రధానికివివరించారు. వచ్చే నెలలో మోదీ చేతుల మీదుగా రాష్ట్రంలో భారీగా తలపెట్టిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిపే ప్రాజెక్టులపై ఆయనతో చర్చించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సాయంత్రం ప్రధానితో ఆయన నివాసంలో చంద్రబాబు భేటీ అయ్యారు. 45 నిమిషాలు ఇది సాగింది.

## ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్‌ను పంపించేందుకు ఆప్ ప్రయత్నాలు..!




కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది.

అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీ

ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్

ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి.

## 10న ఎస్‌సి కులగణన సర్వే తుది జాబితా



- షెడ్యూల్‌ను ప్రకటించిన ప్రభుత్వం
- గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులోకి తుది జాబితా

అమరావతి, : రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌సి కుల గణన (సామాజిక, ఆర్థిక, విద్య) పై గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో చేపట్టిన సర్వే డేటా తుది జాబితాను జనవరి 10న ప్రభుత్వం అధికారికంగా వెల్లడించనుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది.

## సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

ప్రజాప్రభుత్వం తగిన ప్రాధాన్యతను ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

పరిశ్రమ అభివృద్ధి చెందడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సాహం అందిస్తోందని సీఎం గుర్తుచేశారు.

తెలుగు సినిమా పరిశ్రమకు ప్రపంచ వ్యాప్తంగా ఒక బ్రాండ్ క్రియేట్ చేయాలని నిర్ణయం తీసుకున్నాం.

కాంగ్రెస్ ప్రభుత్వాలే ఇచ్చాయని.. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



వివరాలు 2లో..

తెలంగాణ రాష్ట్రం పురోభివృద్ధి సాధించడంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మా రంగాలతో పాటు సినిమా పరిశ్రమకు కూడా ప్రజాప్రభుత్వం తగిన ప్రాధాన్యతను ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు చిత్రసీమ కు సంబంధించిన పలు అంశాలు చర్చించడానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డితో సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశమయ్యారు.

మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు..

తెలుగు సినిమా పరిశ్రమకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సాహం అందిస్తోందని సీఎం గుర్తుచేశారు. పరిశ్రమ పురోభివృద్ధికి, ఒక సానుకూల వాతావరణం ఏర్పాటుకు సినీ పరిశ్రమ వైపు నుంచి కూడా ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని

## ఏపీ కొత్త సీఎస్ గా సాయి ప్రసాద్?



అమరావతి, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎస్ నీరబ్ కుమార్ పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. దీంతో కొత్త సీఎస్ ఎవరనే ఉత్కంఠ నెలకొంది. సీనియార్టీ జాబితాలో ఐఏఎస్ శ్రీలక్ష్మి టాప్ లో ఉన్నారు. అయితే ఆమెను నియమించడానికి సీఎం సిద్ధంగా లేరని తెలుస్తోంది. ఆమె తర్వాత అనంతరాము ఉన్నప్పటికీ సాయిప్రసాద్ వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. త్వరలోనే ఉత్తర్వులు వెలువడుతాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈయన గతంలో సీబీన్ పేషీలో కార్యదర్శిగా పనిచేశారు.

## జనవరి 8న ఏపీకి ప్రధాని మోదీ

మూడోసారి ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు రానున్న ప్రధాని మోదీ

విశాఖ రైల్వే జోన్ సహా రూ.85వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్న మోదీ

ప్రధాని పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి లోకేశ్, ఎంపీ సీఎం రమేశ్



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటన ఖరారైంది. జనవరి 8న ఆయన ఉత్తరాంధ్రలో పర్యటించనున్నారు. విశాఖ రైల్వే జోన్‌తో పాటు దాదాపు రూ.85 వేల కోట్ల విలువైన అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్టీపీసీ,

## ముగిసిన సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖుల భేటీ




పరిశ్రమలో తీసుకోవాల్సిన పలు చర్యలపై ద

సినీ పెద్దలకు సీఎం దిశా నిర్దేశం

తెలుగు నిర్మాతలకు ఈరోజు శుభదినంగా పేర్కొన్న అల్లు అరవింద్

ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా దిల్ రాజును నియమించడాన్ని స్వాగతిస్తున్నామన్న రాఘవేంద్రరావు

సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖుల భేటీ ముగిసింది. ఈ సమావేశంలో సినీ పరిశ్రమకు చెందిన దాదాపు 46 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీలో తీసుకోవాల్సిన పలు చర్యలపై ముఖ్యమంత్రి సినీ పెద్దలకు దిశా నిర్దేశం చేశారు. ఇక ఈ భేటీలో ప్రముఖ నిర్మాత, హీరో అల్లు అర్జున్ తండ్రి అల్లు అరవింద్ మాట్లాడారు. ముందుగా ప్రభుత్వాన్ని కలిసే అవకాశం ఇచ్చినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలుగు నిర్మాతలకు ఈరోజు శుభదినంగా పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖుల భేటీ..




ఈ భేటీలో ప్రధానంగా తెలంగాణలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి, చిన్న మధ్య స్థాయి సినిమాలకు థియేటర్స్ కేటాయింపు, టాలీవుడ్ ప్రముఖులు సీఎం రేవంత్ రెడ్డితో చర్చించనున్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా రూపొందించడం వంటి అంశాలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో టాలీవుడ్ సినీ ప్రముఖులు ఈరోజు కమాండ్ కంట్రోల్ రూంలో భేటీ అవుతున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలను చర్చించేందుకు సినీ ప్రముఖులు ఇప్పటికే చేరుకున్నారు. ఈ భేటీలో ప్రధానంగా తెలంగాణలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి, చిన్న మధ్య స్థాయి సినిమాలకు థియేటర్స్ కేటాయింపు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రోత్సాహకాలు,


## పుష్ప వివాదానికి.. పుష్పరాజ్ తరహాలోనే పరిష్కారమా..?

తెలంగాణ సీఎంతో సినిమా పెద్దల భేటీ

పూర్తి పరిష్కారానికి ""సోఫా" చేరాల్సిందే..! అంటూ అంబటి రాంబాబు ఆసక్తికర ట్వీట్

అంబటి రాంబాబు పుష్ప-2 సినిమాలోని "సోఫా" అంశాన్ని ప్రస్తావిస్తూ..





అమరావతి, : తెలంగాణలో ప్రభుత్వానికి, సినిమా ఇండస్ట్రీకి మధ్య జరిగిన భేటీ ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ పెద్దలు భేటీ కావటం, పలు సమస్యలపై మాట్లాడటం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబు ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. పుష్ప సినిమాలోని సోఫా సీన్‌ను ప్రస్తావిస్తూ.. ట్వీట్ చేయటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పుష్ప-2 సినిమా ప్రిమియర్ రోజున హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోవటం,

# జనవరి 8న ఏపీకి ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

ఏపీ జెన్కో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ తదితర నిర్మాణాలకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 25 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా 40వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. వాస్తవానికి నవంబర్‌లోనే ప్రధాని మోదీ వీటికి శంకుస్థాపన చేయాల్సి ఉంది. అందుకు షెడ్యూల్ కూడా ఖరారు చేశారు. అయితే నాడు తుపాను రావడంతో మోదీ పర్యటన వాయిదా పడింది. ఆ తర్వాత నవంబర్ 29న ప్రధాని పర్యటన ఖరారు చేశారు. అయితే తుపాను కారణంగా రెండోసారి కార్యక్రమాన్ని వాయిదా వేశారు. ఇప్పుడు మళ్లీ ప్రధాని ఉత్తరాంధ్ర పర్యటన ఖరారైంది. జనవరి 8న ఆయన రాష్ట్రానికి రానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారిక కార్యక్రమాల్లో మోదీ పాల్గొనడం ఇదే తొలిసారి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం భారీ సన్నాహాలు చేస్తోంది. ఏర్పాట్లను మంత్రి నారా లోకేశ్‌తో పాటు ఎంపీ సీఎం రమేశ్ పర్యవేక్షిస్తున్నారు. 8న జరగబోయే కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నారు.

# బీజేపీ గూటికి చేరిన విశాఖ డెయిరీ చైర్మన్

మొదటి పేజి తరువాయి

తమ మద్దతుదారులతో ఆడారి ఆనంద్ బుధవారం రాజమహేంద్రవరంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి పురందేశ్వరి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారు పార్టీ సిద్ధాంతాలు, క్రమశిక్షణకు కట్టుబడి పని చేయాలని ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితుడినై బీజేపీలో చేరినట్లు ఆడారి ఆనంద్ కుమార్ ఈ సందర్భంగా వెల్లడించారు. విశాఖ డెయిరీలో అక్రమాలపై జ్యోతుల నెహ్రూ నేతృత్వంలో ఏర్పాటైన శాసనసభ సభా సంఘం విచారణ జరుగుతున్న తరుణంలో ఆడారి ఆనంద్ వైసీపీ రాజీనామా చేసి కూటమిలోని బీజేపీలో చేరడం ఆసక్తికరంగా మారింది. 2019 ఎన్నికలకు ముందు టీడీపీలో ఉన్న ఆడారి ఆనంద్ .. ఆ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా అనకాపల్లి లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీలో చేరారు. 2023లో రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల కార్పొరేషన్ (ఏపీఎంఎస్ఎండీసీ) చైర్మన్‌గా నియమితులయ్యారు. 2024 ఎన్నికల్లో విశాఖపట్నం పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి పీజీవీఆర్ నాయుడు చేతిలో పరాజయం పాలయ్యారు.

# ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్‌ను పంపించేందుకు ఆప్ ప్రయత్నాలు..!

మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

# తెలంగాణలో ఇవాళ, రేపు మోస్తరు వర్షాలు..!

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాబోయే ఐదు రోజుల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉదయం వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇక ఈ ఐదు రోజుల పాటు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీల సెల్సియస్ నుంచి 4 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక నిన్న మొన్న కురిసిన వర్షాలకు పలు చోట్ల వరి ధాన్యంతో పాటు ఇతర పంటలు తడిసిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో కూడా నిన్న ఇవాళ అక్కడక్కడ వర్షాలు కురిశాయి. చల్లని గాలులు వీస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పశ్చిమ మధ్య నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం కారణంగా రానున్న 24 గంటల్లో ఇది క్రమంగా బలహీన పడుతోందని ఏపీ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ ప్రభావం కారణంగా రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తాలోని పలు చోట్లు వర్షాలు పడే అవకాశముందని తెలిపింది. అలాగే దక్షిణ కోస్తాలో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది రాగల 24 గంటల్లో ఒకటి రెండు చోట్లు భారీ వర్షాలు కురిస్తాయని తెలిపింది. ఈ సమయంలో సముద్రం తీరం వెంబడి గాలుల తీవ్రత అధికంగా ఉంటుందని సూచించింది. చేపల వేటకు సముద్రంలోకి వెళ్ల వద్దని మత్స్యకారులను ఈ సందర్భంగా వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇక విశాఖపట్నం, కాకినాడ , నిజాంపట్నం, మచిలీపట్నం పోర్టుల్లో మూడో నెంబరు ప్రమాద హెచ్చరిక కొనసాగుతుందని స్పష్టం చేసింది.ద

# ముగిసిన సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖుల భేటీ

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌ను వరల్డ్ షూటింగ్ డెస్టినేషన్‌గా మారడానికి ప్రభుత్వానికి సహకరిస్తామన్నారు. భాగ్యనగరం షూటింగ్‌లకు చాలా అనువైన ప్రదేశంగా ముంబయి వాళ్లు చెబుతుంటారని, దానికి ఒక కారణం వారి దగ్గర కంటే మన దగ్గర ట్రాఫిక్ సమస్య తక్కువగా ఉండడమే అని తెలిపారు. అలాగే సంధ్య థియేటర్ లాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూస్తామని అల్లు అరవింద్ ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. అలాగే దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ... అందరూ ముఖ్యమంత్రుల లాగే సీఎం రేవంత్ రెడ్డి కూడా తమను బాగానే చూసుకుంటున్నారని అన్నారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా దిల్ రాజును నియమించడాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో అద్భుతమైన టూరిస్ట్ స్పాట్స్ ఉన్నాయని తెలిపారు. గతంలో చంద్రబాబు హైదరాబాద్‌లో చిల్డ్రన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా రాఘవేంద్రరావు గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహిస్తే బాగుంటుందని ఆయన చెప్పారు.

# ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, యాప్ సేవల్లో అంతరాయం..

మొదటి పేజి తరువాయి




సర్వర్ డౌన్ అయ్యింది ఫలితంగా గురువారం ఉదయం కొన్ని గంటల పాటు ఐఆర్‌సీటీసీ సేవలు నిలిచిపోయాయి. ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ఓపెన్ అవ్వట్లేదని పలువురు యూజర్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేక పోతున్నామంటూ పేర్కొంటున్నారు. ఈ సమస్యపై ఐఆర్‌సీటీసీ స్పందించింది. మెయింటెనెన్స్ కారణంగా ఈటికెట్ సేవలు అందుబాటులో లేవని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. టికెట్ రద్దు చేసుకోవడానికి, ఫైల్ టీడీఆర్ కోసం కస్టమర్ కేర్ నెంబర్ 14646, 08044647999, 08035734999కు ఫోన్ చేయాలని, లేదంటే కి మెయిల్ చేయాలని సూచించింది. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం కలగడం ఈ నెలలో ఇది రెండో సారి. రెండు వారాల క్రితం కూడా ఇదే సమస్య తలెత్తిన విషయం తెలిసిందే. అప్పుడు కూడా తత్కాల్ బుకింగ్ సమయంలోనే సమస్య తలెత్తింది. తరచూ ఇలాంటి సమస్యల కారణంగా ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖుల భేటీ..

మొదటి పేజి తరువాయి

అవార్డుల నిర్వహణ, టికెట్ ధరల పెంపు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

**ఈ అంశాలపై ప్రధాన చర్చ**

ఈ క్రమంలోనే ఇటీవల సంధ్య థియేటర్ వద్ద జరిగిన సంఘటనకు సంబంధించి టాలీవుడ్ ప్రముఖులు సీఎం రేవంత్ రెడ్డితో చర్చించనున్నారు. టికెట్ ధరలు పెంచడం, బెనిఫిట్ షోల రద్దు వంటి అంశాలు కూడా ఈ సమావేశంలో కీలకంగా మారనున్నాయి. దీంతోపాటు సినీ పరిశ్రమలో ఉన్న సంస్కరణలు, తాజా సంఘటనలు, అభివృద్ధి కోసం ప్రభుత్వ సహాయం, టికెట్ ధరలు పెంచడం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రాముఖ్యంగా ఉన్నాయి. సినిమాలను దేశీ, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా రూపొందించడం వంటి అంశాలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరనున్నారు.

**ఈ సమావేశానికి హాజరుకానున్న ప్రముఖులు**




ఈ భేటీలో టాలీవుడ్ ప్రముఖులు దిల్ రాజు, దగ్గుబాటి సురేష్ బాబు, అల్లు అరవింద్, నాగార్జున, కిరణ్ అబ్బవరం, వెంకటేష్, నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి, అమిత్ రాజ్, రాఘవేంద్రరావు, త్రివిక్రమ్, శ్యామ్ ప్రసాద్ రెడ్డి, హరీష్ శంకర్, నాగ వంశీ, దగ్గుబాటి వెంకటేష్, ఏషియన్ బాలాజీ, నితిన్ వంటి దాదాపు 36 మంది ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. దీంతోపాటు సీ కల్యాణ్, వశిష్ట, సాయిరాజేష్, బోయపాటి శీను, రోహిన్ రెడ్డి వంటి ప్రముఖులు కూడా ఈ భేటీకి హాజరయ్యారు. ఈ భేటీ తర్వాత తెలంగాణ చిత్ర పరిశ్రమ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం, సినీ ప్రముఖులు కలిసి కొత్త పథకాలు, సాయం, ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే తెలంగాణ ప్రభుత్వ పథకాలు, ప్రోత్సహకాలను ప్రచారం చేయాలని ప్రభుత్వం పలు ప్రతిపాదనలు చేసింది. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా పలువురు నేతలు హాజరయ్యారు.

# సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

మొదటి పేజి తరువాయి

**ఇండస్ట్రీ ప్రముఖులకు సూచించారు.**

**ప్రపంచవ్యాప్తంగా బ్రాండ్ క్రియేట్ చేయాలి..**

పరిశ్రమ బాగుండాలని కోరుకుంటున్నాం. తెలుగు సినిమా పరిశ్రమకు ప్రపంచ వ్యాప్తంగా ఒక బ్రాండ్ క్రియేట్ చేయాలని నిర్ణయం తీసుకున్నాం. సినీ రంగానికి హైదరాబాద్ ఒక కేంద్ర బిందువుగా ఉండేలా హాలీవుడ్, బాలీవుడ్ సైతం హైదరాబాద్ వచ్చేలా చర్యలు చేపడతామన్నారు. హైదరాబాద్‌లో పెద్ద సదస్సు నిర్వహించి ఇతర సినిమా పరిశ్రమలను ఆకట్టునే ప్రయత్నం చేస్తున్నాం. ముంబైలో వాతావరణం కారణంగా బాలీవుడ్ అక్కడ స్థిరపడిందన్నారు. దేశంలోని కాస్మోపాలిటన్ సిటీల్లో సినిమా పరిశ్రమ ఎదుగుదలకు హైదరాబాద్ బెస్ట్ సిటీ అని సీఎం పేర్కొన్నారు.తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ పేరుతో అవార్డును ఏర్పాటు చేశామని.. ప్రభుత్వం, సినిమా పరిశ్రమకు అనుసంధాన కర్తగా ఉండేందుకు దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించామన్నారు.

**ఆ వారసత్వాన్ని కొనసాగిస్తాం..**

తెలంగాణలో ఎక్కడైనా షూటింగ్ చేసుకుని హైదరాబాద్‌కు రెండు గంటల్లో రావొచ్చు. తెలంగాణలోని ఎకో టూరిజం, టెంపుల్ టూరిజాన్ని ప్రమోట్ చేయండి. పరిశ్రమను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లడమే మా ఉద్దేశం. గంజాయి, డ్రగ్స్‌తోపాటు సామాజిక అంశాలపైన సినిమా పరిశ్రమ ప్రచారం చేయాలి. గతంలో సినిమా పరిశ్రమకు ఏది చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. సినిమా స్టూడియోలకు స్థలాలు, నిర్మాణాలు, నివాస స్థలాలు, ఫిల్మ్ నగర్, చిత్రపురి కాలనీ, కార్మికులకు ఇండ్లు, ఇతర సౌకర్యాలు కాంగ్రెస్ ప్రభుత్వాలే ఇచ్చాయని.. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సినిమా పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశమని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రిగా చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత నాపై ఉంటుంది. నాకు వ్యక్తిగత ఇష్టాయిష్టాలు లేవు. తెలుగు సినిమా పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అన్ని




భాషల సినిమాల నిర్మాణానికి అంతా కలిసి అభివృద్ధి చేద్దాం. మా ప్రభుత్వం సినిమా పరిశ్రమకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినిమా పరిశ్రమ కూడా తమ సామాజిక బాధ్యతను గుర్తు పెట్టుకోవాలి. ప్రభుత్వ కార్యక్రమాల్లో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా , డీజీపీ జితేందర్, సినీ రంగానికి చెందిన నిర్మాతలు, దర్శకులు, నటులు పాల్గొన్నారు.సినీ పరిశ్రమ నుంచి సురేష్ బాబు, కేఎల్ నారాయణ, మురళీమోహన్, కే.రాఘవేందర్ రావు, కొరటాల శివ, వెంకటేష్, నాగార్జున , అల్లు అరవింద్, త్రివిక్రమ్ శ్రీనివాస్‌తోపాటు పలువురు ప్రతినిధులు హాజరయ్యారు.

# పుష్ప వివాదానికి.. పుష్పరాజ్ తరహాలోనే పరిష్కారమా..?

మొదటి పేజి తరువాయి



ఆమె కుమారుడు కోమాలోకి వెళ్లిన నేపథ్యంలో.. హీరో అల్లు అర్జున్ అరెస్ట్ కావటం తెలంగాణలో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉండటం, బెనిఫిట్ షోలు, టికెట్ ధరలు పెంపుపై కీలక నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో.. ఈ భేటీ ప్రాధన్యత సంతరించుకుంది. అయితే.. ఈ భేటీపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబాబు స్పందిస్తూ.. ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ట్విట్టర్ వేదికగా స్పందించిన అంబటి రాంబాబు పుష్ప-2 సినిమాలోని "సోఫా" అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. పూర్తి పరిష్కారానికి ""సోఫా" చేరాల్సిందే! అంటూ పోస్టు చేయటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పుష్ప-2 సినిమాలో హీరో తనకు కావాల్సిన పని కోసం సోఫాల్లో డబ్బులు పెట్టి పంపించే సీన్ మూవీలోని హైలెట్స్‌లో ఒకటిగా ఉంటుంది. అయితే.. అలాంటి సోఫా అంశాన్ని ఇప్పుడు సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి, సినీ ప్రముఖుల భేటీని పోల్చుతూ అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇదిలా ఉంటే.. గురువారం జరిగిన భేటీలో సినిమా పెద్దలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు. బెనిఫిట్ షోలు, టికెట్ల ధరల పెంపుపై ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే పరిస్థితి లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు.. శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తిలేదన్నారు. బౌన్సర్ల విషయంలో మాత్రం కఠినంగా ఉంటామని హెచ్చరించారు. సినిమా ఇండస్ట్రీకి ఎల్లప్పుడు ప్రభుత్వ సహకారం ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మరోవైపు.. నటుడు సామాజిక బాధ్యతగా డ్రగ్స్ నివారణతో పాటు మహిళల భద్రతలాంటి అంశాలపై అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. సీఎంతో భేటీకి అల్లు అరవింద్, బోయపాటి శ్రీను, సాయి రాజేశ్, సి కల్యాణ్, దామోదర ప్రసాద్, నాగవంశీ, కిరణ్ అబ్బవరం, యూవీ క్రియేషన్స్ అధినేత, రాఘవేంద్ర రావు, త్రివిక్రమ్, హరీశ్ శంకర్, శివబాలాజి, నాగార్జున, వెంకటేష్, మురళీ మోహన్, శ్యాం ప్రసాద్ రెడ్డి, ఎంఎస్ రెడ్డి, డైరెక్టర్ శంకర్, మైత్రీ మూవీస్ అధినేత యలమంచిలి రవి, దగ్గుబాటి సురేశ్, ప్రొడ్యూసర్ సుధాకర్ రెడ్డి, గోపీ ఆచంట, వంశీ పైడిపల్లి తదితరులు హాజరయ్యారు. ఇక ప్రభుత్వం తరపున సీఎం రేవంత్

# పసిడి పరుగో పరుగు..

## ఏడాదికాలంలో 30 శాతం వరకు పెరిగిన ధరలు

మొదటి పేజి తరువాయి

దీంతో గడిచిన ఏడాదికాలంలో బంగారం, వెండి ధరలు 30 శాతం వరకు పెరిగాయి. అగ్రరాజ్యం అమెరికా ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోతుండటం, పశ్చిమాసియా దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు కారణంగా ఈ ఏడాది ధరలు భారీగా పెరిగాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. పస్తుతం బంగారం ధరలు దేశవ్యాప్తంగా రూ.76 వేల నుంచి రూ.78 వేల స్థాయిలో ఉన్నాయి. కానీ, వచ్చే ఏడాది తులం పుత్తడి ధర రూ.81 వేల స్థాయిలో ఉంటుందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. పుత్తడితోపాటు వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో పాటు ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెళ్లు, హెల్త్‌కేర్, ఎలక్ట్రిక్ వాహనాల్లోనూ వెండి వాడకం భారీగా పెరిగింది. సరఫరా-డిమాండ్ మధ్య వ్యత్యాసం అధికంగా ఉండటం కూడా ధరలు పెరగడానికి కారణమని వారు అంటున్నారు.

**ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లు తగ్గించడం**

ఫెడరల్ రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను క్రమంగా తగ్గించడం కూడా ధరలు పెరగడానికి ప్రధాన కారణమని విశ్లేషిస్తున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి వడ్డీరేట్లను అర శాతం తగ్గిస్తూ తీసుకున్న



నిర్ణయం కూడా కారణమన్నారు. యూఎస్ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మళ్లీ గెలవడంతో వ్యాపార అనుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నట్లు వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు, ఈక్విటీ మార్కెట్లు కుప్పకూ లుతుండటం కూడా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన గోల్డ్‌వైపు మళ్లించారు. గడిచిన రెండు నెలల్లో ఈక్విటీ మార్కెట్లు 11 శాతం వరకు నష్టపోయాయి. అలాగే పలు దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు 500 టన్నులకు పైగా బంగారాన్ని కొనుగోలు చేశాయి.

# స్వర్ణాంధ్రకు చేయూతనివ్వండి

మొదటి పేజి తరువాయి


రాష్ట్రప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఆర్థిక అంశాలపై చర్చించారు. ఇటీవల విడుదల చేసిన స్వర్ణాంధ్ర విజన్ 2047ను ప్రధానికి అందజేశారు. పోలవరం, అమరావతి పనులు మళ్లీ ప్రారంభించిన విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. పనులు వేగంగా సాగేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఏపీకి కీలకమైన రెండు ప్రాజెక్టులను గాడిన పెట్టడానికి ఆర్థిక సాయం చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. 94 కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి గత ప్రభుత్వం నిధులు దారి మళ్లించిన విషయాన్ని.. దానివల్ల జరిగిన నష్టాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. 74 కేంద్ర పథకాలను పునరుద్ధరించినట్లు తెలిపారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అంశాన్ని ప్రధానికి వివరించిన సీఎం.. ఆ ప్రాజెక్టుకు అవసరమైన ముడి ఖనిజం సరఫరా అయ్యేలా చూడాలని కోరారు. దీంతో పాటు ఈ సంస్థ ఏర్పాటుకు వివిధ శాఖలకు సంబంధించి అనుమతులు త్వరితగతిన వచ్చేలా చూడాలని విజ్ఞప్తిచేశారు. సాంకేతిక ఇబ్బందులు తొలగితే ప్రాజెక్టు వేగంగా పట్టాలు ఎక్కుతుందని. అందుకు సహకరించాలని అభ్యర్థించారు. అనంతరం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆయన వేర్వేరుగా భేటీ అయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, వాటిని గాడిన పెట్టేందుకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. వివిధ శాఖలకు సంబంధించి కేంద్ర నిధుల విడుదలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పట్టుకుని ప్రత్యేక సాయం చేయాలని కోరారు.

# 10న ఎస్‌సి కులగణన సర్వే తుది జాబితా

మొదటి పేజి తరువాయి

కులగణన సర్వే జాబితాను ఈనెల 26న గ్రామ, వార్డు సచివాలయాల నోటీస్ బోర్డుల్లో ప్రదర్శిస్తారు. ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 26 నుంచి 31 వరకు ఫిర్యాదులు చేసేందుకు ప్రభుత్వం ప్రజలకు అవకాశమిచ్చింది. ఈనెల 26 నుంచి జనవరి 6 వరకు అభ్యంతరాలపై ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చు. వాటిని కూడా పరిశీలించిన అనంతరం ఎస్‌సి కులగణన తుది జాబితాను జనవరి 10న ఆయా గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రకటిస్తారు. అభ్యంతరాలకు సంబంధించిన దరఖాస్తులను తొలుత గ్రామ వార్డు సచివాలయాలకు సంబంధించి విఆర్‌ఓ / విఆర్‌ఎస్, పంచాయతీ సెక్రటరీ/ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ స్వీకరిస్తారు. అనంతరం పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి సంబంధిత వ్యక్తులకు రశీదు ఇవ్వాల్సి ఉంటుంది. గ్రీవెన్స్‌కు సంబందించిన విచారణ అనంతరం నివేదికను రెవెన్యూ ఇనెస్పెక్టర్స్‌కు సమర్పించాల్సి ఉంటుంది. భవిష్యత్తు అవసరాల కోసం గ్రీవెన్స్‌కు వచ్చిన దరఖాస్తుల వివరాలను, రికార్డులను గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలి. ఈ ప్రక్రియను పరిశీలించేందుకు ఆకస్మిక తనిఖీల కోసం టాస్క్‌ఫోర్స్‌ను ఆయా జిల్లాల కలెక్టర్లు ఏర్పాటు చేయాలి. కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయాల్లో జాబితాను ప్రదర్శించాలి. జిల్లా కలెక్టర్లు నియోజవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించాల్సి ఉంటుంది. ర్యాండమ్‌గా తనిఖీలు నిర్వహించి కలెక్టర్లకు ఫీడ్ బ్యాక్ ఇవ్వాల్సి ఉంటుంది. గ్రామ, వార్డు సచివాలయాల శాఖ సమాచారాన్ని నిక్షిప్తం చేసేందుకు సాఫ్ట్‌వేర్, యాప్‌లను సిద్ధంగా ఉంచాల్సి ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది.

## భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



వేంపల్లె **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ముత్తుకూరు గ్రామంలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. గ్రామ సభలో దాదాపు 700 ఎకరాలకు ఓన్ బి ఆడంగల్ రావడం లేదని తహశీల్దార్ హరినాథ్ రెడ్డి దృష్టికి రైతులు తెచ్చారు. ఓన్ బీ, అండగల్ రాని కారణంగా ఇన్సూరెన్స్ కు చెందిన భీమా చెల్లించేందుకు రైతులు అవస్థలు పడుతున్నారని పక్కిరా రెడ్డి, లక్ష్మి నారాయణతో పాటు పలువురు రైతులు గ్రామ సభలో అధికారులకు తెలిపారు. అలాగే క్రాఫ్ రుణాలకు రెన్యూవల్ చేయాలన్నా రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే వలన రైతులకు ఇబ్బందులు వచ్చినట్లు చెప్పారు. భూ సర్వే చేసి గత ప్రభుత్వం రైతుల మధ్య మనస్పర్థలు వచ్చే విధంగా చేయడం జరిగిందని చెప్పారు. రైతుల సమస్యలు పరిష్కారం చేసేందుకు గ్రామాల్లో రెవెన్యూ సభలు పెట్టి రైతుల ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో సిఎం చంద్రబాబు రెవెన్యూ అధికారులను గ్రామాలకు పంపినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులకు ఉన్న సమస్యలకు పరిష్కారం ఉంటుంది చెప్పారు. రెవెన్యూ అధికారులు కూడ రైతులు ఇచ్చిన పిర్యాదులను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రేమ, ఆప్యాయతతో రైతులను రెవెన్యూ సిబ్బంది పలకరించాలి వారి సమస్యలను వినాలని కోరారు. అనంతరం తహశీల్దారు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 1 తర్వాత రైతులు పిర్యాదు చేసిన సమస్యలకు పరిష్కారం చూపుతామని చెప్పారు. అలాగే రెవెన్యూ సిబ్బందికి రైతులు కూడ సహకరించాలని చెప్పారు. భూ సమస్యలు ఉన్నప్పుడు రైతులు కూడ సహకరిస్తేనే త్వరితగతిన సమస్యలు పరిష్కరం అయ్యేందుకు అవకాశం ఉందని చెప్పారు. ప్రతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం రైతులు భూ సమస్యలకు చెందిన వినతిపత్రాన్ని తహశీల్దార్ హరినాథ్ రెడ్డికి అందజేశారు. ఈ గ్రామ రెవెన్యూ సదస్సులో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, నామా వేమా కుమార్, డక్కా రమేష్, గ్రామ రైతులు పక్కిరారెడ్డి, లక్ష్మి నారాయణ, జయరాం, శ్రీనువాసులురెడ్డి, రోషిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సర్వేయర్ గంగయ్య, విఆర్ఓలు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి అధినేత బాస్ తో మైనార్టీ నాయకులు నూరుల్లా



పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో మైనారిటీ నాయకులు నూరుల్లా ప్రత్యేకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పులివెందుల నియోజవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా గురువారం పులివెందుల భాకరాపురంలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించగా వారితో ప్రత్యేకంగా కలిసి పలు విషయాలను వారి దృష్టికి తీసుకు వెళ్ళగా, జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎలా ఉన్నావు నూరుల్లా అని పేరు పిలిచి ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు ఏదైనా సరే నేను ఉన్నాను నేను చూసుకుంటాను అని వారికి భరోసా కల్పించి, సంతోషంగా హత్తుకొని చిరునవ్వుతో పలకరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన ఆలయాలకు భూమి పూజ

### ప్రత్యేక పూజలు పాల్గొన్న ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



తొండూరు **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం ఇనగనూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న శ్రీ దత్తాత్రేయ,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలలకు తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి , తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో నూతనంగా ప్రారంభించుచున్న ఆలయాలకు ప్రత్యేక ఆహ్వానం మేరకు మా రెడ్డి జోగి రెడ్డి, మండలం నాయకులు హాజరై వేద పండితులచే భూమి పూజ కార్యక్రమాలు చేపట్టారు అనంతరం వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆలయ నిర్వహకులకు తెలియజేశారు.



అనంతరం తొండూరు మండలం నాయకులు కార్యకర్తలతో కలిసి పలు విషయాలను చర్చించర్చించారు. ఈ కార్యక్రమంలో ఇనగనూరు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల లక్ష్యాన్ని నెరవేర్చాలి




తొండూరు **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ నదస్సుల ద్వారా భూ వివాద సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని తహసిల్దార్ బి రామచంద్రుడు అన్నారు. మండలంలోని ఇనగలూరు గ్రామంలో గురువారం పంచాయతీ ఆఫీస్ వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వివాదాలు పరిష్కరించడంలో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితులల్లోనూ సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. అధికారులు సిబ్బంది అంకితభావాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా సదస్సుల లక్ష్యాన్ని నెరవేర్చాలని స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సుల లక్ష్యాన్ని అర్థం చేసుకుని నిర్లక్ష్యానికి తావు లేకుండా రెవిన్యూ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో రీసర్వే డ్యూటీ ఇ రాజేశ్వరి ఆర్ఐ ఏసోబు వీఆర్ఓ నరహరి రైతులు పాల్గొన్నార్ను

## నేడు కరెంటు చార్జీల బాదుడు పై వైయస్సార్ సిపి పోరుబాట

### పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** పోరుబాట కార్యక్రమంలో పాల్గొననున్న ఎంపీ అవినాష్ రెడ్డి శుక్రవారం ఉదయం 10 గంటలకు కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై వైకాపా పార్టీ పోరు బాట కార్యక్రమాన్ని నిర్వహించనుంది . ఈ కార్యక్రమానికి ఎంపీ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదనమోహన్ రెడ్డి, ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డిలు హాజరై పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి మినీ సెక్రటేరియట్ దగ్గర ఉన్న కరెంట్ ఆఫీస్ వరకు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జె సి ఎస్ ఇంచార్జిలు, యూత్ నాయకులు, కుల సంఘ నాయకులు ప్రతి ఒక్కరూ హాజరై పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైకాపా పార్టీ పిలుపునిచ్చింది. ఉదయం 9 గంటలకు పాత ఎమ్మెల్యే కార్యాలయం వద్ద అల్పాహారం ఏర్పాటు చేశారు తదుపరి ర్యాలీ నిర్వహణంలో పాల్గొనవలసినదిగా కోరడమైనది .

# దివంగత వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి

### పూల రమేష్ దివ్యాంగులకు బ్యాగుల వితరణ.

### విలక్షణ ప్రజానాయకుడు వంగవీటి రంగా.

### రాష్ట్ర కాపు సంఘం నాయకులు ముళ్లపూడి నాగేశ్వరరావు.





పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** సాహసమే ఊపిరిగా, ఆత్మవిశ్వాసమే ఆలంబనగా, తానునమ్మిన సిద్ధాంతాల కోసం చివరిక్షణం వరకు పోరాడిన, బడుగు,బలహీన, కార్మిక వర్గాల ఆశాజ్యోతిగా కులమతాలకు అతీతంగా, పేదప్రజల సంక్షేమమే పరమార్థంగా భావించి, ప్రజాకంటకులతో పోరాడిన విలక్షణమైన ప్రజానాయకునిగా, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఉవ్వెత్తును లేచిన కెరటంలా, పలు సంచలనాలకు కేంద్ర బిందువుగా, బెజవాడ బెబ్బులి గా పేరుతెచ్చుకున్న దివంగత వంగవీటి మోహనరంగా ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే మనందరి తక్షణ కర్తవ్యమని, అత్యధిక ప్రజాదరణతో 1985లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎన్టీఆర్ ప్రభంజనాన్ని తట్టుకొని ఎమ్మెల్యేగా విజయం సాధించిన వైయస్సార్ లాంటి అతికొద్దిమంది ప్రజానాయకులలో వంగవీటిరంగా ఒకరని, విజయవాడనగరంలో అప్పటికే పెట్రేగుతున్న గుండాల, రౌడీల పీచమణచి, అసాంఘికశక్తుల వెన్నులో వణుకు పుట్టించిన ధీరోదాత్తుడు మోహనరంగా, ప్రజల హృదయాలలో చిరస్మరణీయమైన స్థానం సంపాదించారని రాష్ట్ర కాపుసంఘం నాయకులు విజయవాడ ముళ్లపూడి నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్వర్గీయ వంగవీటిమోహనరంగా 36వ వర్ధంతిని పురస్కరించుకొని, స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో అమ్మ సేవాసమితి అధ్యక్షులు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంగా సంస్మరణ సభకు ముఖ్య అతిథిగాహాజరైన నాగేశ్వరరావు, జిల్లా కాపునాడు అధ్యక్షులు సమతం రాము, పులివెందుల బలిజసంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్ తదితరులతో కలిసి శ్రీకృష్ణదేవరాయలు, వంగవీటిరంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం రంగా పవిత్రఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదనంతరం అమ్మసేవాసమితి అధ్యక్షులు పూలరమేష్ బాబు సమకూర్చిన లగేజ్ బ్యాగులను 30 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. 36 సంవత్సరాల తరువాత కూడా రంగా మీద చెరగని అభిమానంతో పులివెందులలో ఆయన సంస్మరణ సభను ఏర్పాటు చేసి, దివ్యాంగులకు చేయూతనందించిన పూలరమేష్ బాబు మిత్రబృందాన్ని వారు అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాపునాయకులను పులివెందుల బలిజసంఘం ఆధ్వర్యంలో దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం దివ్యాంగులకు మాంసాహార పోషికాహారంతో కూడిన (బిర్యానీ) అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కడపజిల్లా బలిజ, కాపుసంక్షేమసంఘం కన్వీనర్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ రమణ దివ్యాంగుల శిక్షణాకేంద్రానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కడపజిల్లా కాపునాడు అధ్యక్షులు సమతం రాము, ఉపాధ్యక్షులు వెంకటేష్ , పులివెందుల శ్రీకృష్ణదేవరాయ బలిజసంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్ , కార్యదర్శి ఆంజనేయులు, సింహాద్రిపురం మండల బలిజసంఘం అధ్యక్షులు తుపాకుల రాఘవేంద్ర, పులివెందుల విద్యాప్రదాత పాలెం దొరస్వామినాయుడు మనవడు పాలెం శివశంకర్ నాయుడు, సంఘకార్యవర్గసభ్యులు సాగర్ బాబు, కృష్ణయ్య, పెద్దవీరయ్య, బ్యాటరీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### సమ సమాజ స్వప్నానికి వందేళ్లు



చిలమత్తూర్ **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** మండల కేంద్రంలోని కొడికొండ చెక్ పోస్ట్ జాతీయ రహదారి సమీపంలో శ్రీ వినాయక ఆటో యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆవిర్భవించి సమ సమాజ స్వప్నానికి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి నేతృత్వంలో సిపిఐ జెండా ఆవిష్కరణ నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఏర్పడి 100వ వార్షికోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు,దేశంలో వందేళ్లు చరిత్ర కలిగినదంటే సిపిఐ మాత్రమే అన్నారు సీపీఐ పేదల భూముల కోసం,భుక్తి, విముక్తి కోసం పోరాటాలు చేసిందన్నారు,స్వాతంత్ర్యానంతరం కూడా సీపీఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు సిపిఐ 1925వ సంవత్సరంలో డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ నందు ఏర్పాటయి వంద సంవత్సరాలు లోకి అడుగు పెట్టినందుకు అప్పటినుండి ఇప్పటివరకు కార్మికులు, రైతులు, పేద ప్రజల సమస్యలపైన రాజీ లేనటువంటి పోరాటాలను నిర్వహించి లక్షలాది ఎకరాలను భూమిని పేదలకు పంచినటువంటి చరిత్ర సిపిఐకి దక్కిందని,భూపంపిణీ కార్యక్రమాలను చేపట్టాలని పెద్ద ఎత్తున ప్రభుత్వాలపై పోరాటం ద్వారా ఒత్తిడి తేచ్చి ఆకార్యక్రమాల్ని చేపట్టే విధంగా సిపిఐ చేసిందని ఎంతో చరిత్ర కలిగినటువంటి పోరాటాలకు నాయకత్వం వహించిన చరిత్ర సిపిఐకి ఉన్నదని దేశ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ తెల్లదొరలను దేశం పోలిమేరల నుండి తరిమికొట్టడానికి, భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం కావాలని కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)స్వాతంత్ర పోరాటంలో పిలుపునిచ్చిందని,వ్యవసాయ కూలీలకు,కార్మికులకు కూలిరేట్లు పెంచాలని,విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని,నిత్యవసర ధరలు తగ్గించాలని,కులవివక్షతకు వ్యతిరేకంగా,మత కల్లోలాలకు వ్యతిరేకంగానిత్యం పోరాడుతున్నదని సిపిఐ నాయకులు తెలిపారు. సిపిఐ పార్టీలో పనిచేసిన అమరవీరుల యొక్క త్యాగాలను వారి యొక్క ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకులు రవి, పురుషోత్తం, నాగిరెడ్డి,రాజు,రాఘవేంద్ర, శ్రీనివాసులు,మహేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా -2025 క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ



పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** వైయస్సార్ టి ఏ పులివెందుల రీజియన్ ఆధ్వర్యంలో వైయస్సార్ టి ఏ - 2025 నూతన క్యాలెండర్ మరియు డైరీ లను మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మరియు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా గురువారం ఉదయం పులివెందుల క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యా యుల పలు సమస్యలను జగన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైయస్సార్ టి ఏ రాష్ట్ర నాయకులు సి కే వెంకటనాథ్ రెడ్డి, జి.సురేష్ రెడ్డి, జగన్ రెడ్డి ...జిల్లా నాయకులు ఏస్. అమర్నాథ్ రెడ్డి, పి. వెంకట రెడ్డి,జి.ఓబుల్ రెడ్డి, కె. ప్రభాకర్ రెడ్డి,వి వి పవన్.. ఎన్ మదార్ వల్లి , పద్మనాభ రెడ్డి మండల నాయకులు శ్రీనాథ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, మహేశ్వర రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు

## స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం పూర్తి చేస్తాం

### మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ హామీ



పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పులివెందుల పర్యటన లో భాగంగా నిర్వహించిన ప్రజా దర్బార్ లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మరియు ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం వెంకట నారాయణ, సుబ్బారెడ్డి లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం సహాయం కొరకు విన్నవించారు. ఈ సందర్భంగా కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్వహిస్తున్న నేత్ర సేకరణ, విద్యార్థులకు, మహిళలకు, యువతకు నిర్వహస్తున్న ఉచిత శిక్షణ, కోవిడ్ లో చేసిన సేవలను, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలను తదితర ప్రజాహిత కార్యక్రమాల గురించి అలాగే సొంత భవన నిర్మాణం కొరకు చేస్తున్న ప్రయత్నాలను వైయస్ జగన్ కి వివరించారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ని అభినందించారు. నూతన భవన నిర్మాణం కొరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి, భవన నిర్మాణం పూర్తి చేసేందుకు అలాగే సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు బండారు రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** సిటీ మిషన్ మేనేజర్ - మెప్మా- పులివెందుల పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పులివెందుల పురపాలక సంఘం పరిధిలోని వివిధ రకాలైన సేవలు అందించే వారు అనగా ప్లంబర్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, ఏసి, గీజర్, టీవీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ రిపేర్ చేసేవారు, బ్యూటీషియన్ చేసేవారు, పెయింటింగ్, వాటర్ ప్యూరిఫైయర్, లాండ్రీ, డేటా ఎంట్రీ జాబ్, హౌస్ కీపింగ్ మరియు గృహోపకరణాలు తయారు చేసేవారు మొదలగు సేవలు చేసే వారందరికి నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఎన్ ఎస్ డి సి ద్వారా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ తో పాటు అర్హత పొందిన వారికి హోమ్ ట్రయాంగిల్ ఫ్లాట్ ఫారం ద్వారా వీరిని ఆన్ బోర్డ్ చేయుట ద్వారా జీవనోపాధి కలిగించబడును. కావున పైన తెలిపిన సేవలు అందించేవారు ఆసక్తి కలిగిన అభ్యర్థులు 26.12.2024 నుంచి 30.12.2024 వరకు మెప్మా విభాగం పులివెందుల పురపాలక సంఘంలో మీ వివరాలు నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనది.

## అధైర్య పడవద్దు మీకు అండగా నేనుంటా

### ప్రజా దర్బార్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి



పులివెందుల **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడవద్దు మీకు తోడుగా అండగా నేను గెలుస్తాను అంటూ పులివెందులలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా నాలుగు రోజుల పర్యటనలో భాగంగా గురువారం పులివెందుల క్యాంపు కార్యాలయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు ఎంపీ అవినాష్ రెడ్డి అధ్యక్షతన ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహించగా క్యాంపు ఆఫీసుకు వచ్చిన ప్రజలను ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి వద్ద నుండి వినతి పత్రాలను స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలను ప్రతి ఒక్కరికి కాపాడుకుంటామని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు స్వస్తి చెప్పే రోజులు తప్పకుండా వస్తాయని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేని చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెబుతారని, రాబోవు రోజులలో వైఎస్ఆర్సిపి గెలుపే లక్ష్యంగా అందరము కలిసికట్టుగా పని చేద్దామని, ప్రతి నాయకునికి కార్యకర్తకు నమ్మకాన్ని భరోసా కల్పిస్తూ ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాయలసీమ జిల్లాలు నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## సిపిఐ 100 రోజులు పురస్కరించుకుని అభిమానుల సంబరాలు

### కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



తనకల్లు **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** తనకల్లు మండలం,కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద రోజులు పూర్తయిన సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు నడుమ అంబేద్కర్ సర్కిల్లో గురువారం సిపిఐ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప ఆధ్వర్యంలో కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ ::- ఎన్నో ఏళ్ల నుంచి పేద ప్రజల కోసం తమ గొంతును వినిపిస్తూ అనాది కాలంలో పోరాటంలో ప్రాణాలు అర్పించిన కారల్ మార్స్ వంటి మహనీయులు ఈ పార్టీకి పునాది రాళ్లు వేస్తూ పోరాటపటిమును చైతన్య పరుస్తూ బావి తరాలకు దిక్సూచిగా సిపిఐ పార్టీ ముందుకు నడుస్తుందని, 100రోజుల పండుగను ఇంత వైభవంగా జరుపుకోవడం ఆనందదాయకమని, ప్రభుత్వానికి ప్రజల సమస్యలను కంటికి కట్టినట్లు చూపించి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, మండలంలో అనేక ప్రజా సమస్యలు తాండ వెళుతున్నాయని, ప్రభుత్వానికి ఒకే ఒక విన్నపంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాన్ని కేటాయించాలని, రైతులకు ఇన్పుట్ సబ్సిడీని వెంటనే అందజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చౌడప్ప యాదవ్, రైతు సంఘం డివిజన్ నాయకులు మహమ్మద్ ఇక్బాల్, నరసింహులు, రావణమ్మ, మంజులమ్మ, ఓబులేసు మరియు డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## చీటీల పేరుతో మోసం చేసిన వారి పై చర్యలు తీసుకోవాల.

### -ప్యాపిలి సీఐ,వెంకట్రాం రెడ్డి ని కోరిన సాకే గోవింద్.



ప్యాపిలి**(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం శ్రీరంగమామిళ్లపల్లె గ్రామం దళితులైన హనుమప్ప వారి కుటుంబ సభ్యులకు చిట్టిల పేరుతో మోసం చేసిన అదే గ్రామానికి చెందిన యాదవ కులస్తుడైన గోపాల్ యాదవ్ నుండి చిట్టీల డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని ప్యాపిలి మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటరామిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన గుంతకల్లు రెవిన్యూ డివిజన్ కమిటీ మెంబర్ శ్రీ సాకే గోవిందు అనంతపూర్ జిల్లా మాల మహానాడు జూపూడి వర్గం జిల్లా అధ్యక్షుడు వారి మిత్ర బృందం కలవడం జరిగింది

## అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి.

**- వై.మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు..**




అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** స్థానిక నగరంలోఅమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, పిలుపుమేరకు అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి, ఆధ్వర్యంలో ఇటీవల పార్లమెంట్లో బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం పార్టీ శ్రేణులతో కలిసి గురువారం నగరంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అక్కడి నుండి సప్తగిరి సర్కిల్ మీదుగా జిల్లా కలెక్టర్ రేట్ కు వెళ్లి జిల్లా రెవెన్యూ అధికారి మలోలా గారికి మెమొరాండం ను అందజేసి వెంటనే అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున దేశ రాష్ట్రపతికి పంపాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో చేపట్టిన ర్యాలీలో జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జోహార్ జోహార్, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, మోడీ డౌన్ డౌన్, అమీషా వెంటనే రాజీనామా చేయాలి, పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డులతో నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి, అనంతపురం ఇన్చార్జి దాదాగాంధీ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్ మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బ్యాళ్ళ ప్రసాద్ ఈరన్న, రహంతుల్లా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్, గాలి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి సోనియా సీన, వడ్డే సీనా, అనంతపురం ఇన్చార్జి దాదా గాంధీ, తాడిపత్రి ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి, గుంతకల్ టౌన్ అధ్యక్షులు మహేంద్ర, కళ్యాణ్ దుర్గం, ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు (స్టైపెండరీ) శారీరక దారుఢ్య పరీక్షలు ప్రణాళికాబద్ధంగా నిర్వహిద్దాం.

**-జిల్లా ఎస్పీ,జగదీష్.**

**-పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులకు ఈనెల 30 నుండీ జనవరి 17 వరకు స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో పరీక్షలు**

**-పురుష అభ్యర్థులు 5242, మహిళా అభ్యర్థులు 1237 మొత్తం కలిపి 6,479 మంది పరీక్షలకు హాజరుకానున్నారు**

**-ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్సు కాఫీలు అభ్యర్థులు వెంట తీసుకురావాలి**

**-జిల్లాలోని పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయం ఐ.టి.కోర్ టీం సిబ్బందితో ప్రత్యేక సమావేశం**

**-ఎలాంటి పొరపాట్లు లేకుండా ఏర్పాట్లు, నిర్వహణ చేపట్టేలా ఎస్పీ దిశానిర్దేశం**





అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు (స్టైపెండరీ) శారీరక దారుఢ్య పరీక్షలు జిల్లాలో ప్రణాళికాబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహిద్దామని జిల్లా ఎస్పీ .జగదీష్ పిలుపునిచ్చారు. జిల్లాలోని పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయం ఐ.టి.కోర్ టీం సిబ్బందితో ఆయన గురువారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సమావేశమయ్యారు. పరీక్షల నిర్వహణ-సిబ్బంది బాధ్యతలుపై ఎస్పీ గారు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఈనెల 30 తేదీ నుండీ జనవరి 17 వ తేదీ వరకు స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో అభ్యర్థులకు ఫిజికల్ మెజర్మెంట్ ఎఫిషియన్సీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పురుష అభ్యర్థులు 5242, మహిళా అభ్యర్థులు 1237 మొత్తం కలిపి 6,479 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు( ఏ పి ఎస్ఎల్ఆర్ బి ) ఆదేశాలు, నియమ నిబంధనలు మేరకు ఈ పరీక్షలు సవ్యంగా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మొదలు... బయోమెట్రిక్ అథెంటికేషన్ , ఫిజికల్ మెజర్మెంట్ పరీక్షలు, ఆర్ ఎఫ్ ఐ డి ట్యాగుల పంపిణీ, ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు( 1600 మీటర్లు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ ), వెరిఫికేషన్ - 2 (స్పెషల్ బెన్ఫిట్స్ లోకల్ స్టేటస్ ), రిజల్ట్ కౌంటర్ వరకు అంచెలంచెలుగా సమగ్రంగా విధులు నిర్వర్తించేలా అవగాహన చేశారు. అభ్యర్థులు ఆయా తేదీల్లో నిర్దేశిత సమయంలోనే చేరుకోవాలని... ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్సు కాఫీలు వెంట తీసుకు రావాలన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, డీఎస్పీలు శ్రీనివాసరావు, వెంకటేష్, రవిబాబు, శ్రీనివాస్, రామకృష్ణుడు, నీలకంఠేశ్వర్ రెడ్డి (ఏ.ఆర్ ), జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి రఘురాం నాయక్, సంబంధిత రిక్రూట్మెంట్ విభాగం క్లర్క్ నందకుమార్, సి.ఐ లు కనుమూరి సాయినాథ్, జయపాల్ రెడ్డి, షేక్ జాకీర్, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, మధు, పలువురు జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, ఐ.టి కోర్ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల విద్యార్థులతో గంజాయి, మత్తు పదార్థాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం.





అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** జిల్లా ఎస్పీ,జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పాఠశాలల్లోని విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం ప్రధానంగా గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి వివరించారు. అంతేకాకుండా... పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు-అనర్థాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సోషల్ మీడియా సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సి.ఐ, ఎస్సైలు తెలియజేశారు.

## జనవరి 2, 3వ తేదీలలో జిల్లాలో ఇంటర్ మినిస్టియల్ సెంట్రల్ టీం,పర్యటన.

**-ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలి..**

**అన్ని విధాల సన్నద్ధం కావాలి**

**-శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్.**



అనంతపురం,**(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రకటించిన కరువు మండలాలలో పర్యటించేందుకు, క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేయడానికి జనవరి 2, 3వ తేదీలలో జిల్లాలో ఇంటర్ మినిస్టియల్ సెంట్రల్ టీం పర్యటన చేయనుందని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జనవరి 2, 3వ తేదీలలో జిల్లాలో ఇంటర్ మినిస్టియల్ సెంట్రల్ టీం జిల్లా పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్- 2024లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో 7 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలోని అనంతపురం, నార్పల, బుక్కరాయసముద్రం, రాప్తాడు, గార్లదిన్నె, యాడికి, విడపనకల్లు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించగా, కరువు సమయంలో పరిస్థితిని అంచనా వేయడానికి ఇంటర్ మినిస్టియల్ సెంట్రల్ టీం జిల్లాలో రెండు రోజులపాటు పర్యటించనుందని తెలిపారు. ఇంటర్ మినిస్టియల్ సెంట్రల్ టీం పర్యటన నేపథ్యంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం ఆయా శాఖల అధికారులు అన్ని విధాల సన్నద్ధం కావాలన్నారు. కేంద్ర బృందం పర్యటన నేపథ్యంలో వసతి, వాహనాలు ఏర్పాటు, నోట్స్ సిద్ధం చేయడం చేయాలని, ఫొటోస్ ద్వారా కరువు పరిస్థితిని చూపించడం, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం, వర్షపాతం, తదితర అన్ని రకాల వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కేంద్ర బృందం క్షేత్రస్థాయి పర్యటన నేపథ్యంలో పోలీస్ సెక్యూరిటీ ఏర్పాట్లు, రూట్ మ్యాప్ తయారు చేయాలన్నారు. కరువు మండలాల్లో తాగునీటి సమస్యలు ఉంటే వారికి చూపించాలని, జల్ జీవన్ మిషన్ పనులు, ఉపాధి హామీ కింద లేబర్ బడ్జెట్ తయారీ, పనుల కల్పన, భూగర్భ జలాల పరిస్థితి తదితర వివరాలు అన్ని సిద్ధంగా ఉంచుకోవాలని, రెండు రోజుల్లోగా ఇందుకు సంబంధించిన పిపిటి తయారు చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కేంద్ర బృందం పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, సిపిఓ అశోక్ కుమార్, డ్వామా పిడి సలీం భాష, ఏపీఎంఐపి పీడీ రఘునాథరెడ్డి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, డిపిఎం ఆనంద్, ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, గ్రౌండ్ వాటర్ ఎడి జయరామిరెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న,సీనియర్ నాయకులు వెంకటేశ్వేరావు





పెనుకొండ **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంలో సి టి సి,థియేటర్ దగ్గర ఉన్న అయ్యప్ప దేవస్థానంలో అయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమంలో పాల్గొన్న పెనుకొండ నియోజకవర్గ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, మరియు అయ్యప్ప స్వాములు భక్తాదులు ప్రజలు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం.



కనేకల్లు**(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము నందు గురువారం అంగరంగ వైభవంగా పట్టణ పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. మరియు శ్రీ అయ్యప్ప స్వామి వార్షికోత్సవం సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తికి ఉదయాన్నే దేవాలయం నుండి మేళ తాళాలతో శరణం ఘోషల మధ్య శ్రీ చిక్కనేశ్వర చెరువు వరకు ఊరేగించి వసంతోత్సవము కార్యక్రమం నిర్వహించారు. పుణ్యహవచనం నవగ్రహ ఆరాధన పంచామృత సహిత రుద్రాభిషేకం గణపతి నవగ్రహ ప్రధాన హోమాలు పూర్ణహృతి మహా మంగళహారతి గణపతి సుబ్రహ్మణ్యేశ్వర అయ్యప్ప స్వామి కు వివిధ అభిషేకం నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు సాయంత్రం 6 గంటలకు పట్టణ పురవీధుల గుండా రథంపై అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తిని ప్రతిష్టించి ప్రధాన వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ గురు స్వాములు తిమ్మప్ప చిక్కన్న నాగప్ప ప్రకాష్ రెడ్డి సుధాకర్ శివ ఆలయ అధ్యక్షులు నాగభూషణం సుబ్రహ్మణ్యం గోపాల్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్,కు ఘన స్వాగతం.



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో గురువారం జిల్లా పర్యటనకు విచ్చేసిన అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్,విజయ సునీత ఐ ఏ ఎస్ ని,శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి ఘన స్వాగతం పలికారు.

## వీర్ బాల్ దివాస్ కార్యక్రమం.

అనంతపురం,**(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ఆదేశాలతో, వీర్ బాల్ దివాస్ కార్యక్రమాన్ని అన్ని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ నందు మరియు అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లో అంగన్వాడి సెంటర్లో మరియు ఈసీసీఈ కార్యక్రమాల ద్వారా పిల్లలలో ధైర్యము మరియు త్యాగము సహాయం చేసే విధానం గురించి పిల్లలకు విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఇందులో భాగంగా ఆర్డిటి పంగల్ రోడ్ నందు గల విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ఈనెల డిసెంబర్ 21 నుండి 26 వరకు అన్ని బాలసదనముల నందు వీర్ బాల్ దివాస్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు క్విజ్ కాంపిటీషన్ ఎస్సై కాంపిటీషన్ డ్రాయింగ్ కాంపిటీషన్ నందు పాల్గొన్నటువంటి పిల్లలందరితో వీర్ బాల్ దివాస్ కి సంబంధించిన పిల్లల త్యాగాన్ని గుర్తుగా పిల్లలందరిలో చైతన్యం నింపడానికి కార్యక్రమాలను ఏర్పాటు చేయడమైనది. ఈరోజు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వనజా అక్కమ్మ మాట్లాడుతూ పిల్లలందరినీ ఉద్దేశించి బాల వీర్ దివాస్ జరుపుకోవడానికి గల చరిత్రను ప్రాముఖ్యతను వివరించడం అయినది. ముఖ్యంగా శ్రీ గురు గోవింద్ సింగ్ జీ యొక్క ప్రకాష్ పురబ్ సందర్భంగా శ్రీ గురు గోవింద్ సింగ్ కుమారుడు సాహిబ్జదాస్ బాబా జోరవర్సించి మరియు బాబా ఫతేసింగ్ యొక్క అమరవీరులకు గుర్తుగా ప్రధాని నరేంద్ర మోడీ వీర్ బాల్ దివాస్ ను ప్రకటించారనే విషయాన్ని పిల్లలకు తెలియపరచడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొని పిల్లలతో మరియు ఆర్డిటి సిబ్బందితో కలిసి వీక్షించడం అయినది. ఎస్సై కాంపిటీషన్ క్విజ్ మరియు డ్రాయింగ్ కాంపిటీషన్లో విజేతలకు మేడంగారు బహుమతులు అందజేయడం అయినది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం.వేంకటేశ్వరి మరియు కమలాక్షి ఓఆర్డబ్ల్యూ, చైల్డ్ లైన్ సిబ్బంది ఎన్. నిర్మల (కేస్ వర్కర్) వారు పాల్గొనడం అయినది. ఇంచార్జ్ కాశీ విశ్వనాథ్ మరియు పాఠశాల యాజమాన్యం, ఆర్ డి టి సిబ్బంది పాల్గొన్నారు.

## వాట్సాప్ లో ఫిర్యాదు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**ఆజాద్ నగర్ లో చెత్త సమస్యకు పరిష్కారం**

**ఎమ్మెల్యే స్పందన పై హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు**





అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** కేవలం ఒకే ఒక్క వాట్సప్ మెసేజ్ తో గత కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్న సమస్యకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించారు. 40వ డివిజన్ ఆజాద్ నగర్ లో చెత్తాచెదారం ఎక్కడికక్కడ పేరుకుపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎంతమందికి ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో కాలనీవాసులు వాట్సప్ ద్వారా ఎమ్మెల్యే దగ్గుపాటికి ఫిర్యాదు చేశారు. దీనిపై



వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి. కాలనీలో చెత్తాచెదారం శుభ్రం చేయాలని ఆదేశించారు. వెంటనే రంగంలోకి దిగిన మున్సిపల్ సిబ్బంది చెత్తాచెదారాన్ని పూర్తిస్థాయిలో శుభ్రం చేశారు. ఎమ్మెల్యే కి తెలిపిన వెంటనే సమస్య పరిష్కారం కావడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎంతమందికి ఫిర్యాదు చేసినా.. పట్టించుకోలేదని కానీ ఎమ్మెల్యే ఒక వాట్సాప్ మెసేజ్ తో స్పందించి సమస్యకు పరిష్కారం చూపించారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాటలు చెప్పే వ్యక్తి కాదని.పనిచేసే వ్యక్తి అని ఈ సందర్భంగా కాలనీ వాసులు తెలిపారు.

## ఎంఎస్ఎంఈ,యూనిట్ల సర్వేను వేగవంతం చేయాలి

**-శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్**



అనంతపురం,**(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** జిల్లాలో ఎంఎస్ఎంఈ యూనిట్ల సర్వేను వేగవంతం చేయాలని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ నుంచి ఎంఎస్ఎంఈ యూనిట్ల సర్వే, పిఎసిఎస్ సభ్యుల ఈకేవైసీ, తదితర అంశాలపై గూగుల్ మీట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిఎల్డివోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, డిసిఓ, తదితరులతో జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతగా ఎంఎస్ఎంఈ సర్వే 2024ను నవంబర్ 29వ తేదీ నుండి ప్రారంభించిందని, ఇది ఫిబ్రవరి ఒకటవ తేది 2025 తో ముగుస్తుందని, ఇందుకుగాను "ఎంఎస్ఎంఈ సర్వే సపోర్ట్" పేరుతో ప్రత్యేక మొబైల్ యాప్ ను రూపొందించారన్నారు. జిల్లాలో 89,500 ఎంఎస్ఎంఈలు ఉంటే 14 వేల ఎంఎస్ఎంఈలు సర్వే చేయడం జరిగిందని, ఇప్పటివరకు 18 శాతం మాత్రమే సర్వే పూర్తి చేయడం జరిగిందని, జనవరి నెలాఖరులోగా అన్ని ఎంఎస్ఎంఈల సర్వే పూర్తి చేసేలా ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎంఎస్ఎంఈల సర్వే వలన పరిశ్రమలు, సేవరంగాలు, వ్యాపారసంస్థలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, వారు బ్యాంకు ఋణం పొందడానికి అర్హులని, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ లో యూనిట్ వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు పొందడానికి వీలవుతుందని, ఈ విషయం ఎంఎస్ఎంఈల యజమానులకు తెలియజేసి సర్వే చేపట్టాలన్నారు. ఈ సర్వే చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల అవసరాలను గుర్తించడంలో సహాయపడుతుందని, వాటి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఎంఎస్ఎంఈ సంఘాలు మరియు ఇతర వాణిజ్యరంగ సంఘాలు ఈ సర్వేకు సహకరించాలన్నారు. అలాగే పిఎసిఎస్ (ప్రైమరీ అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీలు)లలో సభ్యులందరూ ఈకేవైసీ చేయించుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఓటిపి, బయోమెట్రిక్, ఐరిష్ ద్వారా అథెంటికేషన్ చేయించుకున్నట్లయితే మెంబర్షిప్ పొందవచ్చని, కొత్తగా సభ్యులుగా జాయిన్ కావలసినవారు జాయిన్ అవ్వచ్చన్నారు. పిఎసిఎస్ సభ్యులందరి ఈకేవైసీ ప్రక్రియను సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిసిఓ అరుణకుమారి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐపార్టీ 100 సంవత్సరాలను పురస్కరించుకుని అభిమానుల సంబరాలు

**కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ**




తనకల్లు మండలం **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు నడుమ అంబేద్కర్ సర్కిల్లో గురువారం సిపిఐ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప ఆధ్వర్యంలో కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ ::- ఎన్నో ఏళ్ల నుంచి పేద ప్రజల కోసం తమ గొంతును వినిపిస్తూ అనాది కాలంలో పోరాటంలో ప్రాణాలు అర్పించిన కారల్ మార్క్స్ వంటి మహనీయులు ఈ పార్టీకి పునాది రాళ్లు వేస్తూ పోరాటపటిమను చైతన్య పరుస్తూ బావి తరాలకు దిక్సూచిగా సిపిఐ పార్టీ ముందుకు నడుస్తుందని, 100సంవత్సరాల పండుగను ఇంత వైభవంగా జరుపుకోవడం ఆనందదాయకమని, ప్రభుత్వానికి ప్రజల సమస్యలను కంటికి కట్టినట్లు చూపించి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, మండలంలో అనేక ప్రజా సమస్యలు తాండవిస్తున్నాయని , ప్రభుత్వానికి ఒకే ఒక విన్నపంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాన్ని కేటాయించాలని, రైతులకు ఇన్పుట్ సబ్సిడీని వెంటనే అందజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చౌడప్ప యాదవ్, రైతు సంఘం డివిజన్ నాయకులు మహమ్మద్ ఇక్బాల్, నరసింహులు, రావణమ్మ, మంజులమ్మ, ఓబులేసు మరియు డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ని కలిసిన, పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** హైదరాబాద్ లో గురువారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కలసి కంపెనీ సిఎస్సార్ (సి ఎస్ ఆర్) నిధుల నుండి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి జూనియర్ డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహించుటకు మొబైల్ హెల్త్ వాహనం ఏర్పాటు చేయాలని, అలాగే జిల్లాలోని గుంతకల్, అనంతపురం, గుత్తి, తాడిపత్రి రైల్వే స్టేషన్ లో వృద్ధులు, దివ్యాంగులు సౌకర్యార్థం బ్యాటరీ వాహనాలు (బగ్గి) ఏర్పాటు చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు కోరారు.

## పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ర్యాలీని జయప్రదం చేయండి

### మండలవైసీపీ మైనార్టీ నాయకులు బి ఎస్ నిజాం



తనకల్లు **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తనకల్లు మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు మరియు ప్రజాప్రతినిధులకు రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కదిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.యస్.మక్బూల్ అహ్మద్ ఆధ్వర్యంలో నేడు నియోజకవర్గ కేంద్రమైన కదిరి లో ఉదయం(10:00) గంటలకు ప్రజలపై విద్యుత్ ఛార్జీల అదనపు భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా కదిరి వైసిపి కార్యాలయం నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీ కార్యక్రమం, అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగును. తనకల్లు మండలం నుండి ప్రతి ఒక్కరూ కదిరి లో జరిగే కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయవలసినదిగా బిఎస్ నిజాం పిలుపునిచ్చారు

## సత్యనారాయణ వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న పెనుకొండ నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు



పెనుగొండ **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం చిన్నమంతూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పవన్ ఇంట్లో జరిగిన సత్యనారాయణ వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న పెనుకొండ నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు..

## 555రోజు పెనుకొండ లో ఎన్టీఆర్అన్నాక్యాంటీన్



పెనుగొండ **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గ కేంద్రం లో నిరుపేదలకు ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ ద్వారా పెనుకొండ లోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద 555వ రోజు అన్నా క్యాంటీన్ ద్వారా భోజనం ఏర్పాటుచేసిన బీసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ.


### ప్రేమ ,ఆప్యాయతలతో ముందుకు పోవాలి...

సిద్దిపేట జిల్లా : మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ ,ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ(సోమవారం) పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుందని అన్నారు. భవిష్యత్‌లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ గౌరవాన్ని పెంచేలా వారికి భవన నిర్మాణానికి స్థలం అప్పగించాలన్నారు. మత విశ్వాసం ఏసు ప్రభువు ఆలోచన విధానం ప్రేమ ఆప్యాయతలు ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. 2 వేల సంవత్సరాల క్రితం ఏసు ప్రభువు జన్మించినప్పటికి ఆయన ప్రార్థనలు ప్రేమ ఆప్యాయతలతో ముందుకు పోతున్నామని చెప్పారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువును వేడుకుంటున్నానని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుంచి అందరూ బాగుండాలని ,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి పరిష్కారం చూపాలి


### మొద్దు నిద్రలో కార్పొరేటర్, అధికారులు

### చెత్త చెదారం తో అస్తవ్యస్తంగా ఉన్న వీధులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న నగరపాలక సంస్థ!!!?



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) డిసెంబర్ 26 :** అనంతపురం అర్బన్ 41వ డివిజన్, తిరుమల దేవి నగర్, చెత్త తో పేరుకుపోయిన వీధులు, నిండిన డ్రైనేజీ కాలువలు, మున్సిపాలిటీ సిబ్బందికి ఎంత చెప్పినా పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. నెలలు గడిచినా ఇళ్ల వద్ద ఉన్న చెత్త, నిండిన కాలువలను, అపరిశుభ్రంగా ఉన్నప్పటికీ, శుభ్రపరచకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం, ఇలాగే ఈ సమస్య కొనసాగితే పిల్లలు, వృద్ధులు,గర్భిణీ స్త్రీలు నివసిస్తున్నారు, అనారోగ్య పాలవ్వడానికి అవకాశాలు ఉన్నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న వైనం, ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని తగిన శ్రద్ధ చూపించి వీధులను శుభ్రం చేయాలని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవ తీసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని నగర ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు, నగర ప్రజలు, కాలనీవాసులు, ఈ చిత్రాలను కదిలించే వార్త తెలుగు దినపత్రిక లో ప్రచురించవలసిందిగా కోరారు.





## రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని,



హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దాన్ని బీజేపీ పార్టీ నడిపిస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు చేయడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని మరోసారి రుజువయ్యిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పెద్దలను కలిసిన తర్వాతే కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిందని తెలిపారు. "తొలుత సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిశారు. ఆ తర్వాత గవర్నర్ కేసు నమోదుకు అనుమతి ఇచ్చారు. తదనంతరం ఏసీబీ కేసు నమోదు చేసిన మరునాడే ఈడీ కేసు నమోదు చేసింది. దీన్ని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోంది". సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ%ఁ% ప్రాంతీయ పార్టీలు ఉండకుండా చేయాలన్నది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి చేస్తున్న కుట్ర అని తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ వంటి బలమైన నాయకులను దెబ్బకొట్టాలని ఆ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, కానీ వాటికి సాధ్యంకాదని తేల్చిచెప్పారు. కక్షసాధింపులో భాగంగానే కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసు నమోదు చేశాయని, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నందునే కేటీఆర్‌ను టార్గెట్ చేశారని చెప్పారు.

### ప్రతిపక్షాలపై అటాక్ చేయడమే సీఎం పని

రాష్ట్రంలో ప్రతీకార పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనకు తెరలేపారని, ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే పనిగా సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే అల్లు అర్జున్ వ్యవహారాన్ని ప్రభుత్వం తెరమీదికి తీసుకొచ్చిందని అన్నారు.

### ప్రభుత్వం నిర్లక్ష్యంగానే 57 మంది పిల్లలు చనిపోయారు..

తెలంగాణలో 10 శాతం కమిషన్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. అందరి కోసం కాకుండా.. కొందరి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ప్రాధాన్యతలు పెద్ద వాళ్లపైనే ఉన్నాయని విమర్శించారు. మెఘా కృష్ణా రెడ్డి వంటి వారి కంపెనీలకు వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్%ఁ% పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలకు మాత్రం నిధులు విడుదల చేయడం లేదని ఎండగట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విషాహారం తిని గురుకులాల్లో 57 మంది పిల్లలు చనిపోయారని, వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాకపోవడం వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు.

ప్రపంచ బ్యాంక్‌కు తెలంగాణ తాకట్టు..

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నా కమ్యూనిస్టులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ప్రపంచ బ్యాంకు చీకటి చరిత్ర నేపథ్యంలో పదేళ్ల పాటు ఆ బ్యాంకును కేసీఆర్ తెలంగాణకు దూరంగా ఉంచారని పేర్కొన్నారు.

### భూ భారతితో భద్రత ఉండదు..

భూభారతితో భూభద్రత ఉండదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. భూభారతి చట్టం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నాశనం చేస్తున్నదని అన్నారు. భూభారతి తిరోగమన చర్యగా అభివర్ణించారు. ధరణిపై విషప్రచారం చేశారని, ప్రజలు తిరిగి ధరణి వ్యవస్థనే కావాలని ఉద్యమించే పరిస్థితి వస్తుందని తెలిపారు.

### తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్ర

తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసే కుట్ర చేస్తున్నదని, దాన్ని తాము బలంగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ గ్రామానా ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఒక కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని విమర్శించారు. ఇప్పటికే నడుస్తున్న ప్రాజెక్టులను కూడా పూర్తిచేయని పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ముఖ్యంగా కొద్దిపాటి నిధులు వెచ్చించి మూడు నాలుగు కిలోమీటర్ల మేర పనులు చేపడితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇప్పటికే నీళ్లు అందేవని వివరించారు. కానీ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మాత్రం ప్రభుత్వానికి మనసు రావడంలేదని స్పష్టం చేశారు. పరిమిత నిధులు వెచ్చించడం ద్వారా పూర్తయ్యే ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం విస్మరించడం దారుణం అని అన్నారు.

### ఒక్కో మహిళకు రూ. 30 వేలు బాకీ

కేంద్ర ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు వస్తున్నాయని ప్రభుత్వమే చెబుతుంది కానీ ఒక పైసా కూడా ప్రజలకు చేరడం లేదని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అమలు చేయడం లేదని, తద్వారా ఒక మహిళకు ప్రభుత్వం రూ. 30000 బాకీ పడిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పేరిట బస్సుల సంఖ్యను తగ్గించారని, తద్వారా మహిళలే కాకుండా విద్యార్థులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

### జగిత్యాలకే పరిమితం కాను..

మరోవైపు, జగిత్యాల నుంచి పోటీ చేస్తారా అని విలేకరులు అడగగా%ఁ%. తను కేవలం జగిత్యాలకే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఏ సమస్య వచ్చినా వెళ్తానని, రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని స్పష్టం చేశారు. అలాగే, తెలంగాణ జాగృతి, బీఆర్ఎస్ పార్టీ వేరువేరు కాదని, కలిసే పని చేస్తాయని కవిత చెప్పారు.

## జగన్ నిర్ణయంతో బాధలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు



అమరావతి, డిసెంబర్ 26: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డివైసీపీ ఎమ్మెల్యేలపై గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. శాసనసభకు వెళ్లకూడదని జగన్ నిర్ణయించడంపై ఆ పార్టీ ఎమ్మెల్యేలే బాధ పడుతున్నారని వెంకట్రావు చెప్పారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు అసలు శాసనసభను చూస్తామా లేదా అని మదనపడుతున్నారంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. శాసనసభకు రాని జగన్ శాసనమండలికి తన సభ్యులను ఎలా పంపుతున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే అని అన్నారు. అసెంబ్లీ సమావేశాలకు రాకుండానే మైక్ ఇవ్వరేమోనన్న ఫోబియా ఆయనను వెంటాడుతోందని సెటైర్ విసిరారు. రాజ్యసభ, లోక్‌సభలో కూడా వైసీపీకి ప్రతిపక్ష హోదా లేకపోయినప్పటకి అక్కడికి వైసీపీ సభ్యులు ఎలా వెళుతున్నారని నిలదీశారు. బూతులు తిట్టిన వారికి మంత్రి పదవులు ఇస్తే ప్రజలు తిరస్కరించారని.. అందుకు ప్రజలను నిందిస్తారా అంటూ మండిపడ్డారు. భాషపై కూడా దాడి చేసిన ప్రభుత్వం జగన్ ది అంటూ విరుచుకుపడ్డారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉంటే ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తారని అడిగారు. ప్రతిపక్ష హోదా ప్రజలే ఇవ్వలేదని గుర్తించాలని జగన్‌కు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు.

### కోప్లీకి కోలుకోలేని షాక్

### నువ్వు పెంచిన చార్జీలపైనే ధర్నానా.. జగన్‌పై మంత్రి గొట్టిపాటి సెటైర్

అమరావతి: తుగ్లక్ చర్యల్లో మాజీ సీఎం జగన్ రెడ్డి మరో మైలురాయి దాటారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యాఖ్యలు చేశారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారని సెటైర్ విసిరారు. ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్ మోహన్ రెడ్డిదే అని అన్నారు. సీఎంగా జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయన్నారు. పీపీఏల రద్దు, సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి విద్యుత్ లోటుకు కారణం అయ్యారన్నారు. జగన్ హయాంలోనే ఏపీ జెన్కో సర్వనాశనం అయ్యిందని మండిపడ్డారు. రెండేళ్ల క్రితమే విద్యుత్ చార్జీలు పెంచాలని జగన్ రెడ్డి ఈఆర్సీని కోరారని.. నేడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలోనే వసూళ్లకు డిస్కంలు అనుమతి కోరాయన్నారు. వాయిదా వేస్తూ... కమిషన్ ముగిసే మూడు రోజుల ముందుగా వసూళ్లకు ఆదేశాలు ఇచ్చారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర పారిశ్రామిక శాఖ మంత్రి టీజీ భరత్,కుమార్తె వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు. హైదరాబాద్ (కదిలించే వార్త) డిసెంబర్ 26 : హైదరాబాదులోని జీఎంఆర్,అరేన నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక శాఖ మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మరియు ఆంధ్ర రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులతో కలిసి నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

## ప్రకృతి వ్యవసాయంతో లాభాల పంటలు

### టమోటా తోటలో మురళి

సోమల, : వ్యవసాయం అంటే ఇష్టపడే మురళి బీకాం పూర్తి కాగానే వ్యవసాయంపై దృష్టి సారించారు.ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు.సోమల మండలం కరకమందకు చెందిన మురళి పంటల సాగులో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించేశారు.10ఎకరాల్లో టమోటా, చెరకు, దోస పంటలను విడతల వారీగా సాగు చేయడం మొదలెట్టారు. ప్రతి పంటకు విత్తన శుద్ధి కోసం బీజామృతం, పంట ఎదుగుదలతో పాటు పురుగుల నివారణకు ఘన జీవామృతం, నీమాస్త్రం వంటి కషాయాలను తయారు చేసుకుని వినియోగించారు.తక్కువ వ్యయంతో పాటు అందుబాటులో లభ్యమయ్యే వస్తువులతో ఇవన్నీ తయారు చేసుకుంటున్నారు.పంటల నాణ్యత బాగుండడంతో మంచి ధరలు లభిస్తున్నాయి.ఏటా టమోటాలోనే మురళి రూ.లక్షలు సంపాదిస్తున్నారు.కోలారు,వడ్డిపల్లె, పలమనేరు మార్కెట్లకు టమోటాలను తరలించి మంచి ధర పొందుతున్నారు. సేంద్రియ ఉత్పత్తులతో మన ఆరోగ్యానికి భరోసాగా వుంటుందంటున్నారు.

### అభ్యుదయ రైతు హరికృష్ణ

పెనుమూరు, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): దశాబ్ద కాలంగా గోఆధారిత వ్యవసాయంతో అత్యధిక దిగుబడులు సాధిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు పసపల హరికృష్ణారెడ్డి. పెనుమూరు మండలం దాసరపల్లెకు చెందిన హరికృష్ణారెడ్డి తన మూడెకరాల పొలంలో జామ, నేరేడు, నిమ్మ, సపోటా, మామిడి, అరటి పంటలను సాగు చేస్తున్నారు.మరోవైపు దేవీ వరి వంగడాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేస్తున్నారు.రైతు సాధికార సంస్థలో చిరుద్యోగిగా కొనసాగుతూనే పది సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులో పంటలు పండిస్తున్నారు.దేశీయ ఆవులు పట్టుకుని బీజామృతం, జీవామృతం, ఆచ్ఛాదన, వాపన వంటి ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. జామసాగులో పేరుమోసిన హరికృష్ణారెడ్డి చందన మాధురి అనే రకం సాగుచేస్తూ ఎకరానికి 15 నుంచి 20 టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారు.చిరు ధాన్యాలు పండించి అత్యధిక ఆదాయం పొందుతున్నారు. పండించిన పంటలను మద్రాసు, బెంగళూరు, హైదరాబాదు, నంద్యాల, కడప, నెల్లూరు వంటి నగరాలకు పంపి మార్కెట్ చేసుకోగలుగుతున్నారు.వ్యవసాయంలో రసాయన ఎరువులు,మందులు, కలుపు మందుల వాడకం తగ్గించేందుకు వివిధ సంస్థలతో కలిసి ప్రకృతి వ్యవసాయ విధానాన్ని, గో ఆధారిత వ్యవసాయ పద్ధతులను విద్యార్థులకు, మహిళా సంఘాలకు, రైతులకు నేర్పిస్తున్నారు.ఇందుకోసం పులిగుంటీశ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేశారు. హరికృష్ణారెడ్డి కృషిని గుర్తించిన లయన్స్ క్లబ్, జిల్లా ఉద్యానశాఖ, జిల్లా వ్యవసాయశాఖ, రైతునేస్తం ఫౌండేషన్ ఆయనకు పురస్కారాలు అందించాయి.



### సిరులు కురిపిస్తున్న తైవాన్

పెద్దపంజాణి,:పెద్దపంజాణి మండలంలోని లింగాపురం వద్ద సాగవుతున్న తైవాన్ రకం జామ పంట సిరులు కురిపిస్తోంది. పలమనేరుకు చెందిన డాక్టర్ బలరాం కుటుంబం లింగాపురం వద్ద తమ పొలంలో ప్రయోగాత్మకంగా తైవాన్ రకం జామను సాగు చేయిస్తోంది.వారి తరపున పని చేస్తున్న మునిరాజు దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ పంట సాగు చేశాడు. కర్ణాటక రాష్ట్రం నుంచి వంగడాన్ని తెప్పించారు. ఎకరానికి దాదాపు వెయ్యి మొక్కల వంతున 4500మొక్కలను పెంచుతున్నారు. ఒక్కో మొక్క వంద రూపాయలతో కొనుగోలు చేసిన ఈ తైవాన్ రకం జామ మొక్కలు నాటిన ఆరునెలలకు కాయలు కాస్తాయి.దాదాపు ఏడాది పొడవునా కాయలు కాస్తూనే ఉంటాయని మునిరాజ చెప్పారు. మొక్కలు నాటిన మొదటి ఏడాదిలోనే దాదాపు రూ 15 లక్షలకు పైగా ఆదాయం వచ్చిందన్నారు.దాదాపు 12 ఏళ్ళపాటు కాయలు కాస్తాయన్నారు. కోసిన కాయలను వ్యాపారులు తోటవద్దకే వచ్చి తీసుకుపోతుంటారని, లేని పక్షంలో పలమనేరు, కోలారు, బెంగళూరు, చెన్నై, విజయవాడ మార్కెట్లకు తరలిస్తుంటామన్నారు.ఎటువంటి వాతావరణ పరిస్థితులనైనా తట్టుకునే ఈ పంట ధరలు కూడా నిలకడగా ఉంటాయన్నారు.

# సాగునీటి సంఘాలన్నీ ఏకగ్రీవం

మొత్తం చుట్టేసిన కూటమి

245 డిస్ట్రిబ్యూటరీ, 18 మేజర్,15 మీడియం ప్రాజెక్టు కమిటీలు కైవసం

వైసీపీకి సున్నా.. జగన్ అసహనం

నామినేషన్లు వేయనివ్వలేదని ప్రచారం



అమరావతి, : రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రజాస్వామ్య పాలన ప్రారంభమైంది. సాగునీటి సంఘాల సమాఖ్యలన్నిటికీ ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. 2019-24 మధ్య సాగునీటి ప్రాజెక్టులకు జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. నిర్వహణకు కూడా పైసా ఇవ్వకుండా మొండిచేయి చూపింది. పైగా సాగునీటి సంఘాల ద్వారా 2014-19 మధ్యకాలంలో నీరు చెట్టుకింద చేపట్టిన పనులకు బిల్లులనూ చెల్లించలేదు. ముఖ్యమంత్రిగా జగన్ సాగునీటి సంఘాల పట్ల వ్యవహరించిన తీరుపై రైతులు, రైతు నేతల్లో తీవ్ర ఆగ్రహం గూడుకట్టుకుంది. దీని ఫలితంగానే ఇప్పుడు చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ నేతలు విజయఢంకా మోగించారు. రాష్ట్రంలోని మేజర్ ప్రాజెక్టుల పరిధిలోని 21,060, మీడియం ప్రాజెక్టుల పరిధిలో 3,192, మైనర్ ఇరిగేషన్ పరిధిలోని 21,768.. మొత్తంగా 49,020 టెరిటోరియల్ కమిటీలకు జరిగిన ఎన్నికలు వాటికి ఏకపక్షమయ్యాయి. అదేవిధంగా మేజర్ ప్రాజెక్టుల పరిధిలోని 245 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 18 మేజర్ ప్రాజెక్టు కమిటీలు, మీడియం ప్రాజెక్టుల పరిధిలోని 15 కమిటీలు కూటమి వశమయ్యాయి. వైసీపీకి ఒక్కటి కూడా దక్కలేదు. చివరకు జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల సహా... కడప జిల్లాలోనూ సాగునీటి సంఘాల ఎన్నికల్లో పోటీకి వైసీపీ నాయకులెవరూ ముందుకు రాలేదు. తమ నామినేషన్లను సాంకేతిక కారణాలను చూపి తిరస్కరించారంటూ కొందరు నేతలు ఆరోపణలు చేస్తున్నా.. వాస్తవానికి చాలా మంది కావాలనే నామినేషన్లలో పూర్తి సమాచారాన్ని ఇవ్వలేదని తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలకు గాను పులివెందుల సహా 11 స్థానాలకే వైసీపీ పరిమితం కావడంతో ఆ పార్టీ నేతలు, శ్రేణులు పరాజయ భారం నుంచి ఇప్పటికీ బయటపడలేదు. అందుకే నీటి సంఘాల ఎన్నికలపై ఆసక్తి చూపలేదు. దీనిని మరుగుపరచి.. తమ వారిని నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని జగన్ ప్రచారం చేస్తున్నారు. అయితే సాగునీటి ఎన్నికల్లో ఎంతమంది వైసీపీ నేతలు నామినేషన్లు వేసేందుకు సిద్ధపడ్డారో ఆయన వెల్లడించాలని కూటమి పార్టీలు సవాల్ విసురుతున్నాయి. ఆయన అధికారంలో ఉన్నప్పుడు జరిగిన మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో ప్రతిపక్షాలను నామినేషన్లు వేయనివ్వకపోవడం, వేసినా దొంగ సంతకాలతో ఉపసంహరణలు, అపహరణలు, దౌర్జన్యాలు, బెదిరింపులతో వాటిని కైవసం చేసుకున్న సంగతి గుర్తుచేస్తున్నాయి. కాగా.. ఎన్నికలు ఏకగ్రీవంగా ముగియడంతో ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణపై కమిటీలు దృష్టి సారించాయి ప్రధానమైన శ్రీశైలం, నాగార్జున సాగర్, ధవళేశ్వరం వంటి మేజర్ ప్రాజెక్టులతో పాటు మధ్యతరహా చిన్నతరహా నీటి వనరుల అభివృద్ధి పనులు వేగం పుంజుకోనున్నాయి.

## మూడవ రోజు ఉత్సాహభరితంగా కొనసాగిన పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ పోటీలు

జిల్లా ఎస్పీ ఆదేశాలతో నిర్వహించిన ఈ క్రీడలు, ఆటల్లో ఉల్లాసంగా పాల్గొన్న పోలీసులు



అనంతపురం జిల్లా, **(కదిలించే వార్త) డిసెంబర్ 26:** క్రైమ్, జిల్లా పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ పోటీలు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో మూడవ రోజు ఉత్సాహభరితంగా కొనసాగాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో నిర్వహించిన ఈ క్రీడలు, ఆటల్లో పోలీసులు ఉల్లాసంగా పాల్గొన్నారు. క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో అనంతపురం రూరల్ సబ్ డివిజన్ జట్టుపై జిల్లా పోలీస్ ఏ.ఆర్ విభాగం జట్టు గెలిచింది. అదేవిధంగా... కబడ్డీ పోటీలు జరిగాయి. 200/400 మీటర్ల పరుగు, 4400 రిలే, జావెలిన్ త్రో, హైజంప్, లాంగ్ జంప్ లు నిర్వహించారు. జిల్లాలోని సబ్ డివిజన్లతో కలిపి 7 బృందాల సభ్యులు ఈ క్రీడలు, ఆటల్లో పాల్గొన్నారు.



## రాష్ట్ర పారిశ్రామిక శాఖ మంత్రి టీజీ భరత్,కుమార్తె వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు.





హైదరాబాద్ **(కదిలించే వార్త) డిసెంబర్ 26:** హైదరాబాదులోని జీఎంఆర్,అరేన నందు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక శాఖ మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మరియు ఆంధ్ర రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులతో కలిసి నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

## వైసీపీ గత ఐదేళ్ల పాలనలో అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంపు

తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 26:** వైసీపీ గత ఐదేళ్ల పాలనలో అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచిందే కాక,రేపు నిరసన కార్యక్రమం చేపట్టటం సిగ్గుచేటు అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని అన్నారు సంక్షోభాలు సృష్టించి ప్రజలను కష్టాల పాలు చేయడం, వాటిని చూసి పైశాచిక ఆనందాన్ని పొందడం జగన్ నైజం. తన ఐదేళ్ల పాలనలో ఇలాంటి ఎన్నో పైశాచిక ఆనందాలు పొందాడు జగన్. ఇలా తన వికృత చేష్టలతో విద్యుత్ రంగాన్ని కూడా సంక్షోభంలోకి నెట్టేశాడు. 13 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని వేశాడు. అవకతవకలు ,అవినీతితో విద్యుత్ రంగాన్ని కకావికలం చేశాడు. ఈ నిజాలన్నిటిని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ధర్నా చేయడానికి సిగ్గు లేకుండా సిద్ధమయ్యాడు. తుగ్లక్ లాంటి జగన్ చర్యలను తిప్పి కొట్టడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు అని అన్నారు.

# బీపీసీఎల్‌తో కలిసి భారీ రిఫైనరీకి రెడీ!

రామాయపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ - పెట్రో కాంప్లెక్స్

జాయింట్ వెంచర్ కింద నెలకొల్పేందుకు సుముఖత

గ్రీన్‌ఫీల్డ్ విధానాలపై 'సౌదీ అరాంకో' ఆసక్తి

ప్రపంచ అగ్రగామి చమురు ఉత్పాదక సంస్థ ఇది

మహారాష్ట్ర, యూపీలను కాదని ఏపీ వైపు మొగ్గు

ప్రాజెక్టు కోసం పలుదఫాలు ఢిల్లీకి బాబు

బీపీసీఎల్, కేంద్ర పెద్దలతో విస్తృత చర్చలు

ఎట్టకేలకు రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు

మోదీ సౌదీ పర్యటనలో ప్రస్తావించే వీలు

త్వరలో దావోస్‌లో సౌదీ బృందంతో బాబు భేటీ!




ఆంధ్రప్రదేశ్‌లోకి చమురు రంగం నుంచి భారీ పెట్టుబడులు తరలి రానున్నాయి. దాదాపు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చేందుకు ప్రపంచ అగ్రగామి చమురు ఉత్పాదక సంస్థ 'సౌదీ అరాంకో' ఆసక్తితో ఉంది. భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌తో (బీపీసీఎల్) కలిసి ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ కం పెట్రో కాంప్లెక్స్ నిర్మాణానికి మొగ్గు చూపుతోంది. నిజానికి ఈ మెగా ఆఫర్‌ను అందుకోవడానికి మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ ప్రయత్నించినా.. చివరకు ఏపీ దానిని దక్కించుకోవడం విశేషం. నిజానికి, ఆ రెండు రాష్ట్రాల్లో యూపీ బీజేపీ పాలిత రాష్ట్రం. అయినా.. కేంద్ర చమురు సంస్థ బీపీసీఎల్ ఏపీ వైపే మొగ్గింది. రామాయపట్నంలో 10 లేదా 12 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పాదక సామర్థ్యంతో 'సౌదీ అరాంకో'తో జాయింట్ వెంచర్ కింద నిర్మించేందుకు సిద్ధమైంది. 'ఇది నిజంగా అద్భుతమే'ననే వ్యాఖ్యలు పారిశ్రామిక వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. అయితే, ఈ అద్భుతాన్ని సాకారం చేయడంలో కొన్ని అంశాలు కీలకంగా పనిచేశాయని చెబుతున్నారు.

### గ్రీన్‌ఫీల్డ్‌పై సౌదీ మక్కువ!

రిఫైనరీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన నెల్లూరు జిల్లా రామాయపట్నం, శ్రీకాకుళం జిల్లా మూలపేట, కృష్ణా జిల్లా మచిలీపట్నం.. ఇలా మూడూ గ్రీన్ ఫీల్డ్ రేవు కేంద్రాలే. చంద్రబాబు స్వతహాగానే గ్రీన్‌ఫీల్డ్ విధానానికి గట్టి మద్దతుదారు. రాజధాని అమరావతి నిర్మాణం మొదలు భోగాపురం విమానాశ్రయంఏర్పాటు వరకు ఆయన ప్రభుత్వం ఇదే విధానాన్ని అనుసరిస్తోంది. మరోవైపు.. సౌదీ అరేబియా గ్రీన్ ఫీల్డ్ విధానానికి పెద్దపీట వేస్తోంది. 'సౌదీ అరాంకో' ప్రతినిధులతో భారత అధికారులు జరిపిన చర్చల్లో ఈ అంశం ప్రముఖంగా పరిశీలనకు వచ్చినట్టు సమాచారం. ఇదే అంశం ఏపీకి బాగా కలిసి వచ్చిందని చెబుతున్నారు.

### మెప్పించిన బాబు హుందాతనం

బీపీసీఎల్‌తో జరిపిన పలు సంప్రదింపుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాలను సీఎం చంద్రబాబు రిఫైనరీ కోసం సూచించారు. బందరు అయితే బాగుంటుంది అని ఆయన ప్రతిపాదించారు. కానీ, అక్కడే కావాలి.. అని స్థలం విషయంలో పట్టుబట్టలేదు. వచ్చేది ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు. అది ఏపీకి రావడమే ముఖ్యం అన్నట్టు చంద్రబాబు వ్యవహరించారు. ఆయన ప్రదర్శించిన హుందాతనం కేంద్ర మంత్రులు, ఆయా మంత్రిత్వ శాఖలను బాగా ఆకట్టుకున్నదని చెబుతున్నారు. కాగా, దావోస‌లో త్వరలో జరిగే పెట్టుబడుల సదస్సులో చంద్రబాబు.. సౌదీ అరేబియా. ఇతర గల్ఫ్ నేతలతో ఈ దిశగా సమావేశం కానున్నారని తెలుస్తోంది.

### కలిసొచ్చిన కేంద్రం సహకారం..

మహారాష్ట్రలోని రత్నగిరిని గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ ఏర్పాటుకు తొలుత పరిశీలించారు. మరాఠా నాయకుల మధ్య గొడవల కారణంగా బీపీసీఎల్ వెనక్కి తగ్గింది. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ (ప్రయాగ్‌రాజ్) పేరు తెరపైకి వచ్చింది. బీజేపీ పాలిత రాష్ట్రం కావడంతో దాదాపు అక్కడే రిఫైనరీ ఏర్పాటవుతుందని అంతా భావించారు. కారణం తెలియదుగానీ, కేంద్ర ప్రభుత్వమే అక్కడ నెలకొల్పేందుకు ఇష్టపడలేదు. మరోవైపు ఈ ప్రాజెక్టు కోసం చంద్రబాబు పలు సార్లు ఢిల్లీలో పర్యటించారు. ఈ క్రమంలో రిఫైనరీ గురించి భారతీయ అధికారులు అటు 'సౌదీ అరాంకో'తోను, ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబుతోను పలుదఫాలు చర్చలు జరిపారు. మోదీ కేబినెట్‌లో కీలక మంత్రులు పీయూశ్ గోయల్, హర్దీప్ సింగ్ పూరీ, ఎస్ జైశంకర్‌లు ఏపీకి ఈ ప్రాజెక్టు ఇవ్వడానికి పూర్తి సానుకూలత వ్యక్తం చేసినట్టు సమాచారం. పీయూశ్ గోయల్ ఇప్పటికే పలుసార్లు సౌదీ అరేబియాకు వెళ్లి అధికారులతో చర్చలు జరిపారు. త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ కూడ సౌదీ నాయకత్వంతో సమావేశం కానున్నారని, అందులో దీనికి సంబంధించి ఒక ప్రకటన చేస్తారని భావిస్తున్నారు.

### ఇది రెండో రిఫైనరీ!

రాష్ట్రంలో తొలి రిఫైనరీ విశాఖపట్నంలో ఏర్పాటైంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో అమెరికాకు చెందిన సంస్థ దీనిని ఏర్పాటుచేసింది. జాతీయీకరణలో భాగంగా ఈ రిఫైనరీ హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ కార్పొరేషన్ యాజమాన్యం కిందకు వెళ్లింది. రామాయపట్నంలో ఇప్పుడు ఏర్పాటు చేసేది రెండో రిఫైనరీ అవుతుంది. బీపీసీఎల్ భారతదేశంలో ఇప్పటికే మూడు రిఫైనరీలను నిర్వహిస్తోంది. రామాయపట్నంలో తలపెట్టింది ఈ వరుసలో నాలుగోది కానుంది.

### అందుకే.. ఆంధ్రా!

ఉక్రెయిన్‌తో యుద్ధం తర్వాత భారత్‌కు రష్యా చమురు ఉత్పత్తుల ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. యుద్ధం కారణంగా భరించాల్సి వస్తున్న ఆర్థిక నష్టాలనుంచి, అంతర్జాతీయంగా ఎదుర్కొంటున్న ఆంక్షల నుంచి బయటపడేందుకు భారీ రాయితీలతో మనకు చమురు ఉత్పత్తులను రష్యా ఎగుమతి చేస్తోంది. సౌదీ అరేబియాను దాటుకుని మరీ మన చమురు మార్కెట్‌లోకి రష్యా దూసుకొచ్చింది. దీంతో అనివార్యంగా భారత్‌పై సౌదీ అరేబియా ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారతదేశం గుండా ఆగ్నేయాసియా దేశాలకు చమురు సరఫరా చేయడానికి దీర్ఘకాలిక వ్యూహాలను సిద్ధం చేసుకొంటోంది. ఈ క్రమంలో బంగాళాఖాత తీరంలోని ఆంధ్రా తీరం అనువైన ప్రాంతంగా కనిపించింది. అందువల్లే.. చర్చల్లో భాగంగా భారతీయ అధికారులు.. ఆంధ్రప్రదేశ్ ప్రస్తావన తీసుకురాగా, 'సౌదీ అరాంకో' సానుకూలంగా స్పందించినట్టు సమాచారం.

## రూ. 12.14 లక్షల విలువ చేసే 15 ద్విచక్ర వాహనాలు, 27 గ్రాముల బంగారు స్వాధీనం

ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసిన కసాపురం పోలీసులు

వీరిలో ఒకరు పాత నేరస్తుడు కూడా... ప్రస్తుతం మొత్తం 08 కేసులు ఛేదింపు

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో ఈ వివరాలను మీడియాకు వివరాలు వెల్లడించిన గుంతకల్లు డీఎస్పీ



గుంతకల్లు, **(కదిలించే వార్త) డిసెంబర్ 26:** క్రైమ్,

**అరెస్టు వివరాలు :**

1) . రఘు, వయస్సు 29 , మస్తాన్ పేట, గుంతకల్లు పట్టణం

ఇతను వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్ . తాగుడు, తదితర వ్యసనాలు ఇతనికున్నాయి. ట్రాక్టర్ డ్రైవర్ పని వల్ల వచ్చే సంపాదన చెడు వ్యసనాలకు ఏమాత్రం సరిపడేది కాదు. ఆయాచితంగా సంపాదించాలని పథకం పన్నుకుని తనకు పరిచయం ఉన్న ఈ కేసులో రెండవ నిందితుడైన మస్తాన్ ను కలుపుకుని ద్విచక్ర వాహనాలు ప్రారంభించాడు. ఇళ్ల ముందు పార్క్ చేసినవి, దేవాలయాల వద్ద నిలిపిన వాహనాలను టార్గెట్ చేసుకుని ఇద్దరు చోరీలకు పాల్పడ్డారు. గత కొన్నాళ్లుగా గుంతకల్లు ఒన్ టౌన్, టూటౌన్ మరియు కసాపురం పోలీసు స్టేషన్ల పరిధుల్లో రాత్రిళ్లు దొంగతనాలు చేశారు. అంతేకాకుండా... కర్నాటక రాష్ట్రం బళ్లారిలోని గాంధీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో టూవీలర్ ఎత్తుకెళ్లారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు టూవీలర్ల చోరులపై కసాపురం పోలీసులు నిఘా వేశారు. పక్కా రాబడిన సమాచారంతో గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్, గుంతకల్లు రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్ ల పర్యవేక్షణలో కసాపురం ఎస్సై వెంకటస్వామి ఆయన సిబ్బంది బృందంగా వెళ్లి గుంతకల్లులోని శ్రీ శంకరానంద డిగ్రీ కాలేజి వెనుక వైపున ఇతనిని అరెస్ట్ చేశారు. ఇతని నుండి 14 టూవీలర్లను రికవరీ చేశారు.

**2) షేక్ మస్తాన్ వలి, వయస్సు 28 వై ఆర్ ఎస్, ఉమా మహేశ్వర్ నగర్, గుంతకల్లు పట్టణం**

ఇతను వృత్తిరీత్యా మెకానిక్. ఇతనికి ఇద్దరు భార్యలు. ఆర్థిక ఇబ్బందులు అధిగమించేందుకు దొంగగా అవతారమెత్తి రఘుతో కలిసి టూవీలర్ల దొంగతనాలు చేశాడు. గుంతకల్లు ఒన్ టౌన్, టూటౌన్, కసాపురం పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఇద్దరు కలిసి రాత్రిళ్లు దొంగతనాలు చేశారు. అంతేకాకుండా... కర్నాటక రాష్ట్రం బళ్లారిలోని గాంధీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో టూవీలర్ ఎత్తుకెళ్లారు. ఇటీవలే కసాపురం అరెస్టు చేసిన ఇతని సోదరుడు షేక్షావలితో కలిసి హౌస్ బ్రేకింగులు చేశాడు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు టూవీలర్ల చోరులు మరియు రాత్రిపూట హౌస్ బ్రేకింగులపై కసాపురం పోలీసులు నిఘా వేశారు. పక్కా రాబడిన సమాచారంతో గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్, గుంతకల్లు రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్ ల పర్యవేక్షణలో కసాపురం ఎస్సై వెంకటస్వామి ఆయన సిబ్బంది బృందంగా వెళ్లి కసాపురంలో ఇతనిని అరెస్టు చేసి టూవీలర్, 27 గ్రాముల బంగారాన్ని సీజ్ చేశారు. ఇతడు పాల్పడిన ఆరు దొంగతనం కేసులను పోలీసులు ఛేదించారు.

**జిల్లా ఎస్పీ అభినందన :**



ఒకవైపు టూవీలర్ చోరీలు... ఇంకోవైపు హౌస్ బ్రేకింగ్ లకు పాల్పడిన ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను చాకచక్యంగా పట్టుకున్న గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్, గుంతకల్లు రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్ ల పర్యవేక్షణలో కసాపురం ఎస్సై వెంకటస్వామి, హెడ్ కానిస్టేబుల్ సుంకన్న, కానిస్టేబుళ్లు జాఫర్, కిషోర్ కుమార్, రాఘవేంద్ర, నాగేశ్వర్ రావ్, భూపతి, అంజి, నూర్ మహమ్మద్ మరియు మిగతా సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

# ఆర్టీసీలో ఎండీ నుంచి డీఎం వరకూ ఇన్‌చార్జిలే దిక్కు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రగతి రథచక్రం దారి తప్పింది! డ్రైవర్ లేని బస్సు తరహాలో గమ్యంలేని ప్రయాణం చేస్తోంది!! కదల్లేని స్థితిలో డిపోల నుంచి బయటికి రాలేక బస్సులు ఆపసోపాలు పడుతున్నాయి. కొత్త బస్సులు వస్తున్నాయని చెబుతున్న యాజమాన్యం అవి ఎప్పటికి వస్తాయో చెప్పలేకపోతోంది. అసలు ఆర్టీసీలో ప్రయాణికుల సౌకర్యాల గురించి ఆలోచించే అధికారులే కరువయ్యారు. సంస్థల్లో డిపో మేనేజర్ల నుంచి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల వరకూ ఇన్‌చార్జిలే.. ఆఖరికి సంస్థ ఎండీ కూడా ఆర్నెళ్లుగా ఇన్‌చార్జే!! దీంతో పండగ ప్రయాణికుల బస్సులే కాదు.. మహిళలకు ఉచిత ప్రయాణం అమలు పైనా పూర్తిస్థాయి కసరత్తు జరగలేదు. ప్రభుత్వంలో విలీనం తర్వాత అన్నీ బాగుంటాయనుకుంటే సంస్థ మనుగడకే ప్రమాదం ఏర్పడింది. ఆర్టీసీని ప్రయాణికులు ఆదరిస్తున్నా సేవలు అందించడంలో వారిని సంతృప్తి పరచలేక పోతోందన్న విమర్శలు మూటగట్టుకుంటోంది.

### పూర్తిస్థాయి అధికారులు లేక..

రాష్ట్రంలో 11,500 బస్సులతో ప్రతి రోజూ 45లక్షల మేర తిరుగుతూ 65లక్షల మందిని గమ్యస్థానాలకు చేర్చే అతిపెద్ద రవాణా సంస్థ ఆర్టీసీ రోజురోజుకూ ప్రయాణికులకు దూరమవుతోంది. లక్షలాది మందిని గమ్యస్థానాలకు చేర్చే ప్రభుత్వ రంగ ప్రయాణ సంస్థ సక్రమంగా నడవాలంటే డ్రైవర్ లాంటి ఎండీ ముందుగా కష్టపడాలి. ఆర్నెళ్ల క్రితం డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన ద్వారకా తిరుమల రావు.. వారానికి ఒక రోజు కూడా ఆర్టీసీ వైపు చూడట్లేదు. ఆయనకు రాష్ట్రంలోని శాంతి భద్రతల సమస్యలపై దృష్టి సారించడానికే సమయం సరిపోవడంలేదు. ఆయన తర్వాత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సంస్థను సజావుగా నడిపించాలి. ఈడీ అడ్మిన్, ఈడీ ఆపరేషన్స్ ఆర్టీసీ హౌస్‌కు వచ్చి కొన్ని నెలలు అవుతోంది. అనుభవం తక్కువగా ఉన్న వారికి సరైన సూచనలు చేసేవారూ లేరు. ఉత్తరాంధ్ర ఈడీ విజయ్ కుమార్, విజయవాడ ఈడీ విజయరత్నం, కడప ఈడీ చంద్రశేఖర్ ఇన్‌చార్జిలే. నెల్లూరు తప్ప రెగ్యులర్ ఈడీలు లేకుండా వ్యవస్థను నడిపిస్తున్న ఆర్టీసీకి అసలు ఈడీల వ్యవస్థ ఎందుకనే ప్రశ్న తలెత్తుతోంది. పోనీ రీజినల్ మేనేజర్లయినా ఉన్నారా? అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరుతోపాటు తిరుపతి, నెల్లూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం లాంటి చోట్ల కూడా ఆర్ఎంలు లేరు. కీలకమైన ప్రాంతాల్లో ఇన్‌చార్జిలతోనే బండి నడిపిస్తున్న ఆర్టీసీ యాజమాన్యం.. కనీసం 40డిపోల్లో డీఎంలకు ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చిందంటే ఎంత దుస్థితిలో ఉందో అర్థమవుతోంది. డిపో మేనేజర్‌కు పని ఎక్కువగా ఉంటుంది. అటువంటి పోస్టుల్లోనూ ఇన్‌చార్జిలను నియమిస్తే ప్రయాణికులకు సేవ చేయడం సాధ్యమేనా? అని ఆర్టీసీ హౌస్‌లోనే ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.



### ఆర్టీసీ హౌస్‌లో ఇలా..

ఇక ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో పరిస్థితి మరీ అధ్వానం. పదేళ్లకు పైగా ఉద్యోగులు ఇక్కడే తిష్ఠ వేసుకు కూర్చున్నారు. వారిని బదిలీ చేసి అక్కడికి ఇంకొకరిని తీసుకొచ్చే ఆలోచన కూడా ఉన్నతాధికారులు లేరు. అటు విజయనగరంలో పనిచేసే ఉద్యోగులంతా విశాఖపట్నం నుంచే తిరుగుతున్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనమైన తర్వాత సిబ్బందిలోనూ అలసత్వం ఎక్కువైందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఎక్కడ ఆగిపోతాయో తెలియని డొక్కు బస్సులు.. ఏది అడిగినా పట్టించుకోని సిబ్బంది.. వారిని పర్యవేక్షించాల్సిన అధికారులు ఇన్‌చార్జిలు కావడం, పూర్తిస్థాయిలో పట్టులేకపోవడం.. ఫలితంగా ఆక్యుపెన్సీ రేషియో తగ్గిపోతోంది. ఎక్కడి కక్కడ ఓల్వో బస్సులు ఆగిపోతుండటంతో ఆర్టీసీలో ప్రయాణమంటేనే ప్రజలు వెనుకడుగు వేస్తున్నారు.

### డ్రైవర్ లేరని బస్సు సర్వీసు రద్దు!

ఆర్టీసీ చైర్మన్ సొంత జిల్లాలో డ్రైవర్ లేక ఇటీవల శ్రీశైలం బస్సు సర్వీసును రద్దు చేశారు. మరొకరిని ఏర్పాటు చేయలేకపోయిన అక్కడి డీఎం.. ప్రయాణికులకు రిజర్వేషన్ డబ్బులు వాపసు చెల్లించారు. ఆ సమయంలో మరో ప్రైవేటు వాహనాల్లో వెళ్లలేక, ప్రయాణం రద్దు చేసుకోలేక ఇబ్బంది పడ్డవారు సోషల్ మీడియాలో ఆర్టీసీ సేవల్ని ఏకిపారేశారు. ఇలాంటివి ఆక్యుపెన్సీపై తీవ్ర ప్రభావం చూపుతాయి. డ్రైవర్ల కొరత ఉందని చెబుతోన్న యాజమాన్యం నియామకాలు చేసుకోదు. ఉన్న డ్రైవర్లకు అనారోగ్యమంటూ కొందరు అసోసియేషన్ల నేతలు 'స్వలాభం' కోసం ఓడీలు ఇప్పించే పనిలోనే ఉంటారు. ఆఖరికి ఆర్టీసీ సెక్యూరిటీ అధికారి కూడా డీజీపీ కార్యాలయంలో ఉంటారు. ఆర్టీసీ హౌస్‌లో విధులు నిర్వర్తించాల్సిన ఆయనకు అక్కడేంపని అని అడిగేవారు కూడా లేరు. విజిలెన్స్ విభాగం ఎంతమేర నిఘా పెట్టింది.. ఎంతమందిపై చర్యలు తీసుకున్నారని అడిగితే అసలు ఐపీఎస్ అధికారి లేక ఎన్నిసంవత్సరాలైందో అనే సమాధానం వస్తోంది. విజిలెన్స్ నివేదికపై చర్య తీసుకోవాల్సిన ఈడీ పరిధిలో ఆ విభాగం పని చేయడం మరో వింత. కొత్త సంవత్సరంలో అయినా కొత్త బస్సులు, అవసరమైన సేవలు పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వార్త తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# అందరూ అంబేడ్కర్ ఆరాధకులే!

డిసెంబరు 17న రాజ్యసభలో హోం మంత్రి అమిత్ షా, కాంగ్రెసుని ఎద్దేవా చేస్తూ, "అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్!' అనడం ఇప్పుడు కొందరికి ఒక ఫ్యాషన్ అయింది. అదే, దేవుడి పేరుని అన్నిసార్లు పలికితే, ఏడు జన్మలవరకూ ('సాత్ జనమ్ తక్') వాళ్ళకు స్వర్గం దొరుకుతుంది" అన్నాడు! దానికి నిరసనగా ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, "అమిత్ షా, అంబేడ్కర్‌ని ('అంబేడ్కర్ ఏమన్నా దేవుడా, అన్నిసార్లు అనడానికి?' అనే అర్థంతో) అవమానించాడు కాబట్టి, ఆయన క్షమాపణ చెప్పాలి! అమిత్ షా, మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలి! ప్రధానమంత్రి ఆయన్ని మంత్రిగా తీసివెయ్యాలి!" అని ప్రదర్శనలు చేశారు. కాంగ్రెసు వారి నిరసనలకి వ్యతిరేకంగా, బీజేపీ ఎంపీలు కూడా పోటీ ప్రదర్శనలు చేశారు. ఈ రెండు పార్టీలూ, వాటి మిత్రపక్షాలూ చేసిన, చేస్తున్న వాదనలు ఇలా ఉన్నాయి: "అంబేడ్కరు రాజ్యాంగశిల్పి! ఆయన్ని మీరు (బీజేపీ) అవమానించారు. అసలు మీకు రాజ్యాంగం మీద నమ్మకమే లేదు. మీ నమ్మకమంతా మనుస్మృతి మీదే! ఆ మనుస్మృతి పుస్తకాన్ని అంబేడ్కరు, 1927 డిసెంబరు 20న తగలపెట్టేశాడు. 1949 డిసెంబరులో, మీ ఆరెస్సెస్ వాళ్ళూ, హిందూమహాసభ వాళ్ళూ, అంబేడ్కరు దిష్టిబొమ్మని తగలబెట్టారు. అంబేడ్కరు రాసిన రాజ్యాంగం అంతా విదేశీయమైనదని దాన్ని ఖండించారు. మీ పదేళ్ళ పాలనలో, ఎస్సీల మీదా, ఎస్టీల మీదా 30 వేల, 4 వందల దాడులు జరిగాయి. అంబేడ్కర్ పెట్టిన రిజర్వేషన్లని క్రమంగా రద్దు చెయ్యాలని కుట్ర పన్నుతున్నారు." ఈ రకంగా సాగింది కాంగ్రెస్ వాదన! "అంబేడ్కర్‌ని కాంగ్రెస్ గతంలో రెండుసార్లు ఎన్నికల్లో ఓడించింది. 'భారత రత్న' లాంటి అత్యున్నత బిరుదుల్ని మీ కుటుంబ సభ్యులకే మీరే ఇచ్చుకున్నారు గానీ, మహా మేధావి అయిన అంబేడ్కరుకి ఇవ్వలేదు. 1990లో, వీపీ సింగ్ ప్రభుత్వం మా పార్టీ మద్దతుతో నడుస్తూ, ఆ గొప్ప బిరుదుని అంబేడ్కరుకి ఇచ్చింది. అప్పట్లో, కర్ణాటకలో ఐదేళ్ళపాటు జరిగిన మీ పాలనలో ఎస్సీ, ఎస్టీల మీద దాదాపు తొమ్మిదివేల దాడులు జరిగాయి. 1940లో అంబేడ్కరు, పాకిస్తాన్ గురించి రాస్తూ, 'ఇస్లాం మతం%-% మనుషుల్ని ముస్లింలుగానూ, ముస్లింలు కాని వారుగానూ విభజిస్తుంది' అని విమర్శించాడు. మీరేమో, ఓట్లకోసం మమ్మల్ని మతతత్వవాదులుగా విమర్శిస్తూ, హిందువులకు వ్యతిరేకంగా ముస్లింలను బుజ్జగిస్తున్నారు. 1939లో అంబేడ్కరు, ఆరెస్సెస్ ఆఫీసుని సందర్శించి, వారి శాఖల్లో, కుల వివక్షలేదని గమనించి ప్రశంసించాడు." ఇది బీజేపీ వాదం! ఈ రకంగా, రెండు ప్రధాన పార్టీల కూటములూ పరస్పరం%-% అంబేడ్కరుని మీరు అవమానించారంటే.. కాదు మీరు అవమానించారని, ఒకరినొకరు పరుషపదాలతో వాదులాడుకున్నారు. ఇంగ్లీషూ, హిందీ టీవీల డిబేట్లలో, రెండు కూటముల మేధావి సమర్థకులు కూడా గొంతులు చించుకుని, 'అంబేడ్కర్ ఆశయాలను ఆచరించేది మేమంటే, మేము' అని పోటీలు పడి చెప్పుకున్నారు. కానీ, కొన్ని వాదనలకు ఇరు పక్షాలూ జవాబులు చెప్పలేకపోతున్నాయి. అయినా, కొన్నిటికి చరిత్రనించీ ఆధారాలను చూపుతున్నారు. ఉదాహరణకి, 1949 సెప్టెంబరు 7న, తనని కలిసిన ఆనాటి ఆరెస్సెస్ అగ్రనాయకుడైన గురు గోల్వాల్కర్‌తో అంబేడ్కరు ఏమన్నాడో కాంగ్రెస్ సమర్థకులు ఆ మాటల్ని కోట్ చేశారు. "ఆరెస్సెస్ ఒక విషవృక్షం లాంటిది. అది పీష్వాల పాలనని కలగంటున్నది! నేను దానితో ఉండడం సాధ్యం కాదు" అని అంబేడ్కరు అన్నాడని పాత పుస్తకాల నుంచీ, బీజేపీ వ్యతిరేకులు రుజువు చూపుతున్నారు! కొందరు కొన్నిటికి ఏ ఆధారాలూ చూపకుండా మాట్లాడుతున్నారు. ఆరెస్సెస్‌లో, కుల వివక్ష లేదని అంబేడ్కర్ మెచ్చుకున్నాడనే దానికి, బీజేపీ సమర్థకులు తారీకులూ దస్తావేజులూ చూపలేదు! రెండు పార్టీలూ చేసిన వాదనలలోనూ, కొన్నిటిని చెప్పి, కొన్నిటిని మరుగుపరిచీ చేసిన వాదనలు కూడా ఉన్నాయి. ఉదాహరణకి, 'పాకిస్తాన్ లేదా దేశ విభజన' అనే పుస్తకంలో (సంపుటి%-%8, పేజీ%-%358), అంబేడ్కరు ఇస్లాం గురించి చేసిన విమర్శ గురించి మాత్రమే మాట్లాడి, అదే పుస్తకంలో అంబేడ్కరు హిందూమతం గురించి విమర్శ చేసినా, దాని గురించి బీజేపీ వారు మాట్లాడడం లేదట! ఇది, కాంగ్రెస్ వారి విమర్శ. "హిందువులు ఏమన్నా చెప్పనీ, హిందూ మతం అనేది స్వేచ్ఛా, సమానత్వమూ, సోదరభావమూ అనే వాటికి వ్యతిరేకమైనదే. ఆ రకంగా, అది ప్రజాస్వామ్యంతో పొసగదు (ఇన్ కంపాటిబుల్)" ఈ మాటలు అంబేడ్కరు అన్నాడని బీజేపీ వ్యతిరేకులు చూపే రుజువులు.

# రహదారిపైనే నిలుపుతున్న వాహనాలు

## డ్రైవర్ల నిర్లక్ష్యంతో పోతున్న ప్రాణాలు




కోదాడరూరల్: హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై సూర్యాపేట జిల్లాలో చివరగా ఉన్న కోదాడ మండలంలో పలు చౌరస్తాలు, మలుపులు ప్రమాదాలకు అలవాలంగా నిలుస్తున్నాయి. రామాపురం క్రాస్‌రోడ్డు నుంచి కొమరబండ వరకు 15 కిలోమీటర్ల పరిధిలోని ఈ హైవేపై నవంబరు 20 నుంచి నెల వ్యవధిలో 13 ప్రమాదాలు జరగ్గా అందులో నలుగురు మృతి చెందారు. 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఎక్కువగా ప్రమాదాలు కొమరబండ-దుర్గాపురం రోడ్డు జంక్షన వద్ద జరుగుతున్నాయి. జాతీయ రహదారి నుంచి కోదాడకు వచ్చేందుకు అండర్‌పాస్ వంతెన లేకపోవడంతో ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రమాదాలు ఎక్కువగా రాత్రి సమయాల్లో జరుగుతున్నాయి. కొమరబండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లాలంటే జాతీయరహదారిని దాటిల్సిన పరిస్థితి. విజయవాడ వైపు నుంచి కోదాడ పట్టణంలోకి రావాలంటే జాతీయ రహదారిని దాటాలి. ఈ క్రమంలో పాదాచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల దోరకుంట వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ట్యాంకర్ పెద్దశబ్దాలతో పేలిపోయింది. దీంతో పక్కన వెళ్లే వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. హైవేపై పెట్రోలింగ్ వాహనాలు మచ్చుకు కూడా కనిపించడం లేదని వాహనదారులు తెలిపారు. ఇదిలాఉండగా కొమరబండ, కట్టకొమ్మగూడెం బైపాస్, దుర్గాపురం, రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కూడా ఇటీవల ప్రారంభమయ్యాయి. చౌటుప్పల్ రూరల్ : హైదరాబాద్-విజయవాడ 65వ నెంబరు జాతీయ రహదారిపై ప్రధాన మండలాల్లో యాదాద్రిభువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలం ఒకటి. ఈ మండల పరిధిలోని తుప్రానపేట నుంచి గుండ్లబావి వరకు 27కిలోమీటర్ల మేర హైవే విస్తరించి ఉంది. రహదారి వెంబడి ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుపైనే హోటళ్లు ఉండడం, టిఫిన, భోజనాల కోసం రోడ్డు పక్కన వాహనాలు నిలుపుతున్నారు. లింగోజిగూడెం, చౌటుప్పల్, ఎల్లగిరి, దండుమల్కాపురం ప్రాంతాల్లో వాహనాలు ఎక్కువగా రోడ్లపైన నిలుపుతున్నారు. రోడ్డు పక్కన నిలిచి ఉన్న వాహనాలను వెనుక వైపు నుంచి వచ్చే వాహనాలను గమనించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

### కనిపించని పెట్రోలింగ్

చౌటుప్పల్ జాతీయ రహదారిపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో రెండు పెట్రోలింగ్ వాహనాలు ట్రాఫిక్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో మరో పెట్రోలింగ్ వాహనాలు జాతీయ రహదారికి తిరగడానికి కేటాయించారు. హైవేపై ఏదో ఒక చోట పెట్రోలింగ్ వాహనాలు నిలిపి తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. రోడ్ల వెంట నిలిపిన డ్రైవర్లను చూసీచూడనట్లు వదిలేస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

### హైవే నిర్వహణ అస్తవ్యస్తం

కేతేపల్లి : నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి నిర్వహణ ఆరు నెలల నుంచి అస్తవ్యస్తంగా మారింది. 2011-12లో ఈ రహదారి విస్తరణ పనులు పూర్తి చేసిన జీఎమ్మార్ సంస్థ గత ఆరు నెలల క్రితం వరకూ ఈ రహదారిపై టోల్ వసూలు, రహదారి నిర్వహణ పనులు చూసేది. ఆరు నెలల క్రితం రహదారి నిర్వహణ, టోల్ వసూలు నుంచి జీఎమ్మార్ తప్పుకోవడంతో టోల్ వసూలు, రహదారి నిర్వహణలను ఎన్‌హెచ్‌ఏఐ వేర్వేరు సంస్థలకు తాత్కాలిక ప్రాతిపదికన అప్పగించింది. నాటి నుంచి ఈ హైవే నిర్వహణ అస్తవ్యస్తంగా మారిపోయింది. ఈ క్రమంలో రహదారిపై ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలిపి వేస్తున్నా పట్టించుకునే వారే లేకుండాపోయారు. ఏదైనా వాహనం పాడై రోడ్డుపై నిలిచిపోతే గతంలో హైవే పెట్రోలింగ్ వాహనం సదరు వాహనాన్ని రోడ్డు పక్కకు తరలించేది. ఇతర వాహనాలు దానికి ఢీకొని ప్రమాదాలు జరగకుండా నివారించే చర్యలు తీసుకునేది. ప్రస్తుతం అలాంటిదేమీ లేకపోవడంతో డ్రైవర్లు ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపుతున్నారు. హైవేపై డివైడర్ల వెంట, వైవే వెంట గల గ్రామాల్లోని సర్వీసు రోడ్లపైన పేరుకపోయిన ఇసుక, మట్టిని తొలగించే వారు సైతం లేకుండాపోయారు. దీంతో హైవే, గ్రామాల్లోని సర్వీసు రోడ్లు మట్టిరోడ్లను తలపిస్తున్నాయి. హైవేపై ఎడమ వైపున ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు గల రోడ్డు పూర్తిగా మట్టితో నిండిపోయి బ్రైక్ వేస్తే వాహనాలు జారి పడిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే రహదారిపై ఇరువైపులా ప్రయాణించే వాహనాల హెడ్‌లైట్ల వెలుతూ రాత్రివేళల్లో ఎదుటి వాహనాలపై పడకుండా ఉండేందుకు హైవే మధ్యలో గల డివైడర్‌పై పెంచిన పూల మొక్కలకు నీరు పోసేవారు లేకపోవడంతో పెద్ద ఎత్తున మొక్కలు ఎండిపోతున్నాయి.

### ఎక్కడపడితే అక్కడే

కోదాడ : కోదాడ- జడ్చర్ల రాష్ట్ర రహదారిపై అతివేగంతో కూడిన డ్రైవింగ్, రహదారిపై వాహనాలను నిలపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. చిలుకూరు మండలంలో బాలాజీనగర్ నుంచి ముక్త్యాల కాల్వ వరకు ఎనిమిది కిలోమీటర్ల హైవే ఉంది. కొత్తగా నిర్మించిన రహదారిపై డివైడర్ లేకపోవడం, డివైడర్లు, ప్రధానజంక్షన్ల వద్ద సూచిక బోర్డులు లేకపోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండలంలో రాయినిగూడెం బ్రిడ్జి నుంచి ఎల్‌బీ నగర్ వరకు 14 కిలోమీటర్ల రహదారి ఉండగా ఈ ఏడాదిలో 23 ప్రమాదాలు జరగ్గా అందులో 11మంది చనిపోయారు. 15 మంది క్షతగాత్రులయ్యారు. ప్రధానంగా రాయినిగూడెం, అప్పన్నపేట, అప్పిరెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు, ఎల్బీనగర్ చౌరస్తాలో ప్రమాదాలు జరుగుతున్నాయి. హుజూర్‌నగర్ పరిధిలో నాలుగు ప్రమాదాలు జరగ్గా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

### అమ్మో...హైదరాబాద్-వరంగల్ హైవే

భువనగిరి టౌన: యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణ పరిధిలోని నాలుగు కిలోమీటర్ల మేర విస్తరించిన హైదరాబాద్-వరంగల్ జాతీయరహదారి ప్రమాదాలకు నెలవుగా మారి ంది. ఈ ఏడాదిలో 29 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 11 మంది మృతి చెందారు. 40 మంది వరకు గాయపడ్డారు. సింగన్నగూడెం చౌరస్తా, రామకృష్ణాపురం క్రాస్‌రోడ్, రేణుక ఎల్లమ్మ, స్వర్ణగిరి ఆలయాల జంక్షన, డాల్ఫిన హోటల్ ప్రమాదాలకు కేంద్రాలుగా ఉన్నాయి. తాజాగా ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. రహదారి పక్కనే పలు కారణాలతో ఇష్టానుసారంగా వాహనాలు నిలిపివేస్తుండడం, రాంగ్ డ్రైవింగ్ మితిమీరిన వేగం, తదితర కారణాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. దశలవారీగా పెట్రోలింగ్, నిర్వహిస్తున్నా ప్రమాదాలు తగ్గడం లేదు.

ఒక్క మండలంలో ఏడాదిలో 9 మంది

వేములపల్లి: నల్లగొండ జిల్లా పరిధిలో నార్కట్‌పల్లి నుంచి దామరచర్ల మండలం వరకు విస్తరించి ఉన్న నార్కట్‌పల్లి-అద్దంకి రహదారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. సుమారు 92 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ రోడ్డు నిర్మాణ సమయంలో మూలమలుపుల వద్ద, రహదారికి చేరుకొనే పలు రోడ్ల వద్ద సాంకేతిక జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో వేముపల్లి మండలంలో 18 ప్రమాదాలు చోటుచేసుకోగా 9 మంది మృత్యువాతపడ్డారు.

# జోరుగా విదేశీ పెట్టుబడులు!

**2025లో జోరుగా విదేశీ పెట్టుబడులు!**

**2024లో ఫారిన్ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు భారీగా వెనక్కి**

**కొత్త ఏడాదిలో మళ్లీ పుంజుకోవచ్చంటున్న మార్కెట్ విశ్లేషకులు**

గత సంవత్సరం భారత స్టాక్ మార్కెట్లో జోరుగా పెట్టుబడులు పెట్టిన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ‌పీఐ).. 2024లో తమ ఇన్వెస్టమెంట్లను భారీగా వెనక్కి తీసుకున్నారు. దాంతో ఈ ఏడాది మొత్తానికి ఎఫ్‌పీఐల నికర పెట్టుబడులు రూ.5,000 కోట్ల స్థాయికి పరిమితం కానున్నాయి. దేశీయ స్టాక్ మార్కెట్లో అధిక వాల్యువేషన్లు, అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల సీజన్ నిరాశపర్చడం, అమెరికాలో వడ్డీ రేట్ల తగ్గుదల కారణంగా అక్కడి బాండ్ల రేటు పెరగడం వంటి అంశాలు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణకు ప్రధాన కారణమయ్యాయి. కొత్త సంవత్సరం (2025)లో ఈ పెట్టుబడుల ప్రవాహం మళ్లీ పుంజుకోవచ్చని స్టాక్ మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. మెరుగుపడనున్న కార్పొరేట్ కంపెనీల పనితీరు ఇందుకు దోహదపడనుందని వెంచురా సెక్యూరిటీస్ రీసెర్చ్ విభాగ అధిపతి వినీత్ బోలింజ్‌కర్ అన్నారు. అయితే, మన మార్కెట్లో చాలా కంపెనీల షేర్లు ఇప్పటికీ అధిక ధరల వద్ద ట్రేడవుతుండటంతో పాటు ఆసియాన్, లాటిన్ అమెరికా మార్కెట్లలో షేర్లు ఆకర్షణీయ ధరలకు లభిస్తుండటం, ప్రపంచ ఆర్థిక మాంద్యం ముప్పు, అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ సహా అభివృద్ధి చెందిన దేశాల సెంట్రల్ బ్యాంకుల వడ్డీ రేట్ల తగ్గింపు, ట్రంప్ సుంకాల వడ్డన వంటి పరిణామాలు మన మార్కెట్లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహాన్ని పరిమితం చేసే ప్రమాదమూ లేకపోలేదన్నారు. డిపాజిటరీల వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. ఈ నెల 24 నాటికి మన ఈక్విటీల్లో ఎఫ్‌పీఐల నికర పెట్టుబడులు రూ.5,052 కోట్లుగా నమోదయ్యాయి. డెట్ మార్కెట్లో మాత్రం రూ.1.12 లక్షల కోట్లు పెట్టుబడిగా పెట్టారు. కాగా, 2023లో ఎఫ్‌పీఐలు మన ఈక్విటీల్లో నికరంగా రూ.1.71 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. అంతక్రితం సంవత్సరం (2022)లో రూ.1.21 లక్షల కోట్లు వెనక్కి తీసుకున్నారు. 2019 నుంచి 2021 వరకు వరుసగా పెట్టుబడులు పెంచుకుంటూ వచ్చారు. ఈ ఏడాది విషయానికొస్తే, జనవరి, ఏప్రిల్, మే, అక్టోబరు, నవంబరుల్లో పెట్టుబడులను భారీగా వెనక్కి తీసుకున్నారు. కేవలం అక్టోబరు, నవంబరులో మొత్తం రూ.1.16 లక్షల కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంతర్జాతీయ అనిశ్చితులు, సవాళ్ల నేపథ్యంలోనూ ఈ ఏడాది భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) భారీగానే వచ్చాయి. ఈ జనవరి నుంచి నమోదైన నెలవారీ ఎఫ్‌డీఐల సగటు 450 కోట్ల డాలర్ల పైమాటే. 2025లోనూ ఎఫ్‌డీఐల జోష్ కొనసాగనుందని.. మోదీ సర్కారు వ్యాపార, పెట్టుబడి సానుకూల విధానాలతో పాటు భారత్‌లో పెట్టుబడులపై ఆకర్షణీయ రిటర్నులు లభిస్తుండటం, చౌకగా నిపుణులు లభిస్తుండటం, సులభతర నియమావళి, అనుమతులకు సింగిల్ విండో సిస్టమ్, ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల (పీఎల్ఐ) పథకాలు ఇందుకు దోహదపడనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ జనవరి-సెప్టెంబరు కాలంలో దేశంలోకి వచ్చిన మొత్తం ఎఫ్‌డీఐలు 4,213 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. 2023లో ఇదే కాలానికి వచ్చిన 2,973 కోట్ల డాలర్లతో పోలిస్తే ఈ ఏడాది పెట్టుబడులు 42 శాతం పెరిగాయి. గడిచిన 10 ఆర్థిక సంవత్సరాల్లో (2014-2024) దేశంలో వచ్చిన ఎఫ్‌డీఐలు అంతక్రితం పదేళ్లతో పోలిస్తే 67 శాతం వృద్ధి చెంది 99,100 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. కాగా, 2004-2014 మధ్యకాలంలో దేశీయ తయారీ రంగంలోకి వచ్చిన ఈక్విటీ ఎఫ్‌డీఐలు 9,800 కోట్ల డాలర్లుగా నమోదుకాగా.. 2014-2024 కాలానికి 69 శాతం వృద్ధితో 16,500 కోట్ల డాలర్లకు పెరిగాయి. ఈ శతాబ్దంలో ఇప్పటివరకు (2000-24) వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు లక్ష కోట్ల డాలర్ల మైలురాయిని దాటాయి.




# వారి పొదుపులో ఈక్విటీల వాటా 31 శాతానికి..

**వచ్చే 8-10 ఏళ్లు ఇదే ట్రెండ్ కొనసాగే చాన్స్**

**ఎమ్‌కే గ్లోబల్ ఫైనాన్షియల్ నివేదిక వెల్లడి**




హైదరాబాద్ : భారతీయ కుటుంబాలు దీర్ఘకాలిక పొదుపు కోసం ఈక్విటీలపై ఆధార పడే ట్రెండ్ ఏటేటా పెరుగుతూ వస్తోందని బ్రోకరేజీ సంస్థ ఎమ్‌కే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ వెల్లడించింది. దేశీయ కుటుంబాల పొదుపులో ఈక్విటీల వాటా 2016 ఆర్థిక సంవత్సరంలో 17 శాతంగా ఉండగా.. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికం నాటికి దాదాపు 31 శాతానికి చేరుకుందని నివేదికలో వెల్లడించింది. అంటే, 8 ఏళ్లకు పైగా కాలంలో ఈక్విటీ వాటా దాదాపు రెట్టింపైంది. ఈక్విటీల్లో వీరి పెట్టుబడుల పెరుగుదల ట్రెండ్ వచ్చే 8-10 ఏళ్లపాటు కొనసాగవచ్చని అంచనా వేసింది. బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ ఆదాయం తగ్గడం, సామాజిక భద్రత పథకాల లేమితో పాటు డిజిటల్ పెట్టుబడి వేదికలు అందుబాటులోకి రావడంతో కుటుంబాలు సంప్రదాయ పొదుపు సాధనాలైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, జీవిత బీమా పథకాల నుంచి ఈక్విటీల్లో పెట్టుబడుల వైపు దృష్టి మళ్లిస్తున్నారని నివేదికలో పేర్కొంది. గడిచిన కొన్నేళ్లలో భారత స్టాక్ మార్కెట్ల బలమైన పనితీరు కూడా కుటుంబాలను ఆకర్షిస్తోందని అంటోంది. దాంతో కుటుంబాలు ఈక్విటీల్లో నేరుగా లేదా మ్యూచువల్ ఫండ్ల ద్వారా పెట్టుబడులు పెడుతున్నారు. నివేదికలోని మరిన్ని విషయాలు.. 2016-24 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో దేశీయ ఈక్విటీల్లో పెట్టుబడులు ఏటేటా 22 శాతం చొప్పున వృద్ధి చెందాయి. మన ఈక్విటీల్లో దేశీ ఇన్వెస్టర్ల వాటా క్రమంగా పెరుగుతుండటంతో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల (ఎఫ్‌పీఐ)పై ఆధారం తగ్గుతోంది. దాంతో ఎఫ్‌పీఐలు భారీగా అమ్మకాలకు పాల్పడినప్పటికీ మన మార్కెట్ తట్టుకోగలుగుతోంది. 2019 మార్చి నుంచి బీఎసఈ 500 సూచీ కంపెనీల షేర్లలో ఎఫ్‌పీఐ వాటా 2.7 శాతం మేర తగ్గింది. మన మ్యూచువల్ ఫండ్లు సహా దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా 4 శాతం పెరిగింది. 2016-24 ఆర్థిక సంవత్సరాల మధ్యకాలంలో డీమ్యాట్ ఖాతాలు 39 శాతం సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్)ను నమోదు చేయగా.. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల ఖాతాల సీఏజీఆర్ 19 శాతంగా ఉంది. ఇదే కాలంలో ఒక్కో డీమ్యాట్ ఖాతాలోని ఈక్విటీ షేర్ల రిటైల్ హోల్డింగ్ తగ్గింది. మార్కెట్లో కేంద్రీకృత ఈక్విటీ ఆస్తులు తగ్గుముఖం పడుతుందనడానికి ఇదే సంకేతం. మార్కెట్ పరిధి విస్తృతమవుతోంది. ప్రస్తుతం వ్యక్తిగత ఈక్విటీ పెట్టుబడుల్లో 27 శాతం ద్వితీయ, తృతీయ శ్రేణి నగరవాసులకు చెందినవే. మ్యూచువల్ ఫండ్లు స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో పెట్టుబడులకు మొగ్గుచూపుతుండగా.. ఎఫ్‌పీఐలు మాత్రం అధికంగా లార్జ్‌క్యాప్సకే కట్టుబడి ఉంటున్నాయి. భవిష్యత్‌లో కుటుంబ పొదుపులో ఈక్విటీ వాటాయే కీలకం కానున్నప్పటికీ, రియల్ ఎస్టేట్ ఇన్వెస్టమెంట్ ట్రస్ట్ (రీట్స్), ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టమెంట్ ట్రస్ట్ (ఇన్విట్స్)ల్లోకీ వీరి పెట్టుబడులు పెరగనున్నాయి.

# సంధ్య థియేటర్ ఘటనపై అల్లు అర్జున్‌కు ప్రశ్నలు..

# కీలకంగా ఏసీపీ రమేష్ కుమార్..



సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్ విచారణ ముగిసింది. మంగళవారం ఉదయం 11 గంటలకు తన తండ్రి అల్లు అరవింద్‌తో కలిసి అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. అల్లు అర్జున్ లాయర్, మామ చంద్రశేఖర్ రెడ్డి, బన్నీ వాసు కూడా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆ విచారణలో అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం 2.47 గంటల వరకు విచారించారు. ఈ విచారణలో ఏసీపీ రమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన జరిగినపుడు రమేష్ కుమార్ కుమార్ అక్కడే ఉన్నారు. చిక్కడపల్లి డివిజన్‌కు సంబంధించి ఎల్ రమేష్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ రమేష్ కుమార్ పరిధిలోకి వస్తాయి. ఘటన జరిగిన సమయంలో స్పాట్‌లోనే ఉండడంతో రమేష్ కుమార్ ఈ విచారణలో కీలకంగా మారారు. అసలు ఈ రోజు థియేటర్‌లో ఏం జరిగిందో ఆదివారం ఆయన కళ్లకు కట్టినట్లు వివరించారు. ఘటన జరిగిన రోజు తామంతా సంధ్య థియేటర్ దగ్గరే ఉన్నామని, రేవతి చనిపోయిన విషయం అల్లు అర్జున్‌కు చెప్పడానికి వెళితే అతడి మేనేజర్ అడ్డుకున్నాడని తెలిపారు. డీసీపీ ఆదేశాల మేరకు తాను అల్లు అర్జున్ దగ్గరకు కష్టపడి చేరుకుని విషయం చెప్పానని, ఇంటికి వెళ్లిపోవాల్సిందిగా విజ్ఞప్తి చేశానని, అయితే సినిమా పూర్తయిన తర్వాతే వెళ్తానని అల్లు అర్జున్ తనకు చెప్పారని ప్రెస్‌మీట్‌లో రమేష్ వెల్లడించారు. ఈ రోజు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో విచారణ సందర్భంగా అల్లు అర్జున్‌ను 20 ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. సేకరించిన వీడియోలు, సిసి ఫుటేజ్‌ను ముందు పెట్టి అల్లు అర్జున్‌ను విచారించినట్టు తెలుస్తోంది. మూడున్నర గంటల పాటు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు పోలీసులు. అవసరమైతే మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు. మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని.. అందుబాటులో ఉండాలని అల్లు అర్జున్‌కు పోలీసులు తెలిపారు.

## యూరియా ఉన్నప్పటికీ ఇవ్వరే.. రైతుల ఆవేదన



నెల్లూరు, డిసెంబర్ 21: ఓ వైపు విస్తారంగా వర్షాలు పడుతున్నప్పటికీ రైతులు పంట పొలాల్లో తమ తమ పనులు కానిచ్చేస్తున్నారు. అయితే రైతులకు ఇప్పుడు యూరియా ఎంతో ముఖ్యం. పంట పొలాల్లో చల్లేందుకు రైతులు యూరియాను ఉపయోగిస్తుంటారు. అయితే యూరియా కోసం రైతులు అల్లాడిపోయే పరిస్థితి వచ్చింది. పుష్కలంగా యూరియా ఉన్నప్పటికీ రైతులకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.

### జగన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

యూరియా కోసం సొసైటీల వద్ద రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు. సొంత ప్రాంతం వారికి కాకుండా బయట నుంచి వస్తున్న వారికి ప్రాముఖ్యత ఇస్తూ వారికే యూరియాను ఇస్తున్నారని జిల్లా రైతులు ఆరోపిస్తున్నారు. నెల్లూరు జిల్లాలో యూరియా కోసం రైతులు అల్లాడిపోతున్నారు. యూరియా కోసం సొసైటీలు, ఆర్ఎస్‌కేల వద్ద బారులు తీరారు అన్నదాతలు. జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం వవ్వేరు కో ఆపరేటివ్ సొసైటీలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. యూరియా ఎప్పుడు ఇస్తారా అని రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు. అయితే గోడౌన్ లో యూరియా ఉన్నప్పటికీ రైతులకు ఇవ్వని వైనం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. యూరియాకు డిమాండ్ బాగా ఉండటంతో ప్రైవేటు డీలర్లు తమ చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. బయట ఎరువుల దుకాణాలలో ఒక యూరియా భస్తా కావాలంటే మరో డీఏపీ భస్తా కొనాలంటూ ఆంక్షలు విధించారు. దీనిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు బయట ప్రాంతాల నుంచి వచ్చే వారికి ప్రాధాన్యత ఇస్తూ సొంత మండలానికి ఇవ్వలేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల నుంచి స్లిప్పులు చేతిలో పెట్టుకుని యూరియా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. యూరియా పుష్కలంగా ఉన్న ఎందుకు రైతులకు ఇవ్వడం లేదంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రాజీనామా చేస్తా.. వాళ్లకు కేటీఆర్ సవాల్

కాగా.. జిల్లా వ్యాప్తంగా 79 వరకు సొసైటీలు ఉండగా 50,561 రైతు సేవా కేంద్రాల్లో 200 దుకాణాలు, మరో 500 వరకు ప్రైవేటు డీలర్ల దుకాణాల్లో ఎరువులు అందిస్తున్నారు. ఇప్పటి వరకు మార్క్‌ఫెడ్ ద్వారా పీఏసీఎస్‌లకు 9,250 మెట్రిక్ టన్నులు, ఆర్ఎస్‌కేలకు 6,146 మొత్తంగా 15,666 మెట్రిక్ టన్నులు మాత్రమే వెళ్లాయి. 20 వేలకుపైగా మెట్రిక్ టన్నులు ప్రైవేటు దుకాణాల్లో విక్రయిస్తున్నారు. అయితే గత వారం రోజులుగా సొసైటీలు, ఆర్ఎస్‌కేల వద్ద యూరియా లేకపోవడంతో యూరియా కోసం వచ్చిన రైతులు యూరియా కోసం ఎదురు చూసి చివరకు లేకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. అయితే ఈరోజైనా యూరియా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

## నెల్లూరుకు మహర్దశ..

## మంత్రి నారాయణ ఏం చెప్పారంటే..



నెల్లూరు: గత టీడీపీ ప్రభుత్వం 14 అర్బన్ డెవలప్మెంట్ అధారిటీలను తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడితే, గత ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న వైసీపీ వాటిని నిర్వీర్యం చేసిందని ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా) ఛైర్మన్‌గా శీనయ్య(శ్రీనివాసులు రెడ్డి) రెండోసారి బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వం తరపున నుడా అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని నారాయణ చెప్పారు. ఈ సందర్భంగా నుడా ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. " అర్బన్ పాపులేషన్ శరవేగంగా పెరుగుతోంది. 24 శాతం నుంచి 36 శాతానికి అర్బన్ పాపులేషన్ పెరిగింది. 2030 నాటికి 50 శాతం వరకూ పెరిగే అవకాశాలు ఉన్నాయి. గతంలో 14 అర్బన్ అథారిటీలను టీడీపీ ప్రభుత్వమే తీసుకొచ్చింది. వాటిని అభివృద్ధి చేసేందుకు అనేక చర్యలు చేపట్టింది. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ఐదేళ్లపాటు నిర్లక్ష్యం వహించి పనులను నిర్వీర్యం చేసింది. ఐదేళ్లపాటు నుడా నిధులను వైసీపీ వినియోగించుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యింది. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 365 రోజులూ తాగునీరు అందించే పథకాలను త్వరలో పూర్తి చేయనున్నాం. లేఅవుట్ వేయాలంటే12 మీటర్లు వెడల్పు ఉన్న రోడ్డు ఉండాలి, కానీ కొంతమంది 9 మీటర్ల రోడ్లు వేసి విక్రయిస్తున్నారు. అయిదు అంతస్తుల వరకూ డిజైన్ చేసిన వారికి లైసెన్స్ ఉన్న ఇంజనీర్ అనుమతులు కోరితే వెంటనే మంజూరు చేస్తాం. ఈనెలాఖరు లోపు ఏపీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన మార్పులు, నిబంధనలను విడుదల చేస్తుంది. ముంబై సిక్కో అర్బన్ అథారిటీని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. అర్బన్ అథారిటీ అభివృద్ధి చెందాలంటే భూములు కావాలి. ముందుగా ల్యాండ్స్‌ని తీసిపెట్టుకుంటే భవిష్యత్తులో జరిగే అభివృద్ధికి దోహదపడతాయి. డబ్బులు జనరేట్ చేయాలనే ఉద్దేశంతో ఇతర రాష్ట్రాల్లోని అర్బన్ అథారిటీల పర్యటించి చూస్తున్నాం. ప్రజలు కట్టిన పన్నులు రూ.3,200 కోట్లను గత వైసీపీ ప్రభుత్వం ఖర్చు పెట్టేసింది. అప్పటి ప్రభుత్వం చట్టం, నిబంధనలు, జీవోలను పక్కన పెట్టేసింది. నుడా ఛైర్మన్ శ్రీనివాసులు రెడ్డికి అందించాల్సిన సహకారం అందిస్తాం. గతంలో ఆయన నెల్లూరు నగరంలో నెక్లెస్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. త్వరలో టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని తిరిగి చేపడుతాం. టిడ్కో లబ్ధిదారులకు లోన్లు ఇప్పించి అర్హులకు గత ప్రభుత్వం ఇళ్లు ఇవ్వలేదు. చేతివృత్తులు చేసుకునే విధంగా టిడ్కో ఇళ్ల ప్రాంగణంలో పది శాతం స్థలం కేటాయించాలని మెప్మాకి ఆదేశాలు ఇచ్చా. నుడా పరిధిలో ప్రభుత్వ స్థలాల్లో ప్లాట్స్ వేసి విక్రయించి, తద్వారా నుడాకు నిధులు సమకూర్చే ప్రయత్నం చేస్తున్నామని" చెప్పారు.

## ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ సూచీలు..

గతవారం భారీ నష్టాలకు సోమవారం బ్రేకులు వేసి లాభాల బాట పట్టిన దేశీయ సూచీలు మంగళవారం తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యాయి. లాభనష్టాలతో దోబూచులాడాయి. ఆటో, ఎఫ్ఎమ్‌సీజీ రంగాలు రాణించినప్పటికీ, మెటల్ స్టాక్స్ నష్టాల్లో ఉండడంతో సెన్సెక్స్ ఒడిదుడుకులు ఎదుర్కొంది. చివరకు ఫ్లాట్‌గా ముగిసింది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే లాభాలను ఆర్జించింది. సోమవారం ముగింపు (78, 540)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 150 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకుంది. 150 పాయంట్లకు పైగా నష్టపోయి 78, 397 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. ఆ తర్వాత లాభాల్లోకి వచ్చి ఒక దశలో 300 పాయింట్లకు పైగా లాభపడి 78, 877 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలవడంతో కాస్త ఒడిదుడుకులకు లోనైంది. చివరకు 67 పాయింట్ల స్వల్ప నష్టంతో 78, 472 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 15 పాయింట్ల లాభంతో రోజును ప్రారంభించింది. చివరకు 25 పాయింట్ల నష్టంతో 23, 727 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో ఆర్బీఎల్ బ్యాంక్, బయోకాన్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, హిందుస్తాన్ కాపర్, టాటా కెమికల్స్ షేర్లు లాభాలు అందుకున్నాయి. పీబీ ఫిన్‌టెక్, మాక్రోటెక్ డెవలపర్స్, సైమన్స్, దాల్మియా భారత్ షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 35 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 84 పాయింట్లు నష్టపోయింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.20గా ఉంది.

# సంక్రాంతికి వస్తున్నాం!

రైతుల ముంగిట్లోకి రెండు వ్యవసాయ సంక్షేమ పథకాలు

యాసంగి నుంచి రైతు భరోసా అమలుకు సర్కారు నిర్ణయం

యాంత్రీకరణ పథకంతో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

కొత్త రేషన్ కార్డుల పంపిణీ కూడా సంక్రాంతి నుంచే

30న మంత్రివర్గ సమావేశం.. కీలక నిర్ణయాలకు ఆమోదం!

గడిచిన ఏడాదిలో రుణమాఫీకి ప్రాధాన్యమిచ్చిన ప్రభుత్వం



హైదరాబాద్, : తొలి ఏడాది పాలనలో రుణమాఫీ పథకం అమలుకు పూర్తి ప్రాధాన్యమిచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండో సంవత్సరంలో రైతులకు సంబంధించిన ఇతర వ్యవసాయ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించింది. సంక్రాంతి పండుగకు రైతు భరోసా, యాంత్రీకరణ పథకాలను రైతుల ముంగిట్లోకి తీసుకొస్తోంది. రేషన్ కార్డులు లేనివారికి కొత్త కార్డులు పంపిణీ చేసే పథకాన్ని కూడా సంక్రాంతి నుంచే అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఈ నెల 30న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ భేటీలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇటీవలి అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో చర్చించిన అంశాలతోపాటు మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, కొన్ని కొత్త సంక్షేమ పథకాలు కూడా సంక్రాంతి నుంచి అమల్లోకి రానున్నాయి. మొదటి సంవత్సరం వ్యవసాయ రంగంలో కీలకమైన రుణమాఫీ పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన విషయం తెలిసిందే. నాలుగు విడతల్లో 25.36 లక్షల మంది రైతులకు రూ.20,617 కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. దీంతో పాటు ఏడాదిలో ఒక విడత రైతుబంధు నిధులు కూడా విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం 2023-24 సంవత్సరంలో ఒక పంటకు రైతుబంధు ఇచ్చి, రెండో పంటకు ఎగ్గొట్టిందని, తాము తొలి ఏడాదిలో ఒక పంటకు పాతలెక్క ప్రకారం ఎకరానికి రూ.5 వేల చొప్పున రూ.7,500 కోట్లు రైతుబంధు ఇచ్చామని రేవంత్ సర్కారు వెల్లడించింది. ఇక రైతు భరోసా విధి విధానాలు ఖరారు చేసి రెండో పంటకు ఎకరానికి రూ.7,500 చొప్పున పంపిణీ చేస్తామని ప్రకటించింది.

### ఉపసంఘం నివేదిక రాగానే రైతు భరోసా..

రైతు భరోసా పథకాన్ని సంక్రాంతికి అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తాజాగా ప్రకటించిన విషయం విదితమే! శాసనసభ, శాసనమండలిలో ఇటీవల రైతు భరోసాపై చర్చ కూడా పెట్టారు. దీనిపై ప్రతిపక్ష పార్టీల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క నేతృత్వంలో ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం కొన్ని జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేసింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని.. ఒకటి, రెండు సార్లు ఉపసంఘం భేటీ నిర్వహించి తుది నివేదిక ఇవ్వనుంది. అనంతరం దానిపై రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి ఆమోదించనున్నారు. మార్గదర్శకాలు ఖరారు చేసి... ఉత్తర్వులు జారీచేయనున్నారు. జనవరి 10 లోగా ఈ ప్రక్రియను పూర్తిచేయనున్నారు. అయితే యాసంగి సీజన్ ఇప్పుడిప్పుడే ప్రారంభమైంది. రైతులు వరి నార్లు పోశారు. అక్కడక్కడ నాట్లు వేస్తున్నారు. ఆరుతడి పంటలు సాగుచేసే రైతులు ఇప్పటికే విత్తనాలు వేశారు. ఈ నేపథ్యంలో విధి విధానాలు ఖరారుచేసి.. యాసంగి సాగు ఊపందుకోకముందే.. రైతుభరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో ఎకరానికి రూ. 5 వేలు చెల్లించగా... ఇప్పుడు 50 శాతం పెంచి, ఎకరానికి రూ. 7,500 చొప్పున పంపిణీ చేయనున్నారు. అంటే రెండు పంటలకు కలిపి ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు రైతుభరోసా పథకంలో చెల్లిస్తారు. సంక్రాంతి నుంచి ఈ పథకం అమలులోకి వస్తుండటం గమనార్హం.

### యాసంగి నుంచి వ్యవసాయ యాంత్రీకరణ

కేసీఆర్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రాగానే... వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని నిలిపివేసింది. 2018 నుంచి 2023 వరకు రైతులకు ఏ పనిముట్లు కూడా సబ్సిడీపై పంపిణీ చేయలేదు. విత్తన సబ్సిడీలను కూడా ఎత్తివేసింది. కేవలం రైతుబంధు, రైతుబీమా పథకాలకే పరిమితమైంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యాసంగి సీజన్ నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలుచేయాలని నిర్ణయించింది. కేంద్రప్రభుత్వ మద్దతుతో యాంత్రీకరణ పథకాన్ని అమలుచేయనుంది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన(ఆర్‌కేవీవై) పథకంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఆర్థిక సాయం చేస్తోంది. 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు చెల్లిస్తే సరిపోతుంది. ఈమేరకు 2024- 25 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రూ.26 కోట్లు కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు తన వాటాగా జమ చేసింది. మొత్తం రూ. 46 కోట్లతో యాంత్రీకరణ పథకం యాసంగి నుంచి పట్టాలెక్కనుంది. వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ల ద్వారా కాకుండా.. నేరుగా వ్యవసాయశాఖ ద్వారా యాంత్రీకరణ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రొటోవేటర్లు, పవర్ టిల్లర్లు, తైవాన్ స్ప్రేయర్లు, పసుపు ఉడకబెట్టే బాయిలర్లు, మొక్కజొన్నలు ఒలిచే మెషిన్లు, హార్వెస్టర్లు, పత్తి తీసే యంత్రాలు, గడ్డి కత్తిరించే యంత్రాలు, మామిడి కాయలు కోసే యంత్రాలు, గడ్డికట్టలు కట్టే బేలర్లు, ఎంబీ నాగళ్లు.. తదితర పనిముట్లను రైతులకు సబ్సిడీపై పంపిణీ చేయనున్నారు. వారం, పది రోజుల్లో మార్గదర్శకాలు రూపొందించి సంక్రాంతికి పథకాన్ని ప్రారంభించనున్నారు.

### కొత్త రేషన్‌కార్డులూ సంక్రాంతికే...

కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను కూడా సంక్రాంతి నుంచే ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇటీవల ఉభయసభల్లో ప్రకటించారు. కొత్త రేషన్‌కార్డులకు సుమారు 10 లక్షల దరఖాస్తులు రాగా, ఇప్పటికే ఉన్నకార్డు ల్లో అదనంగా సభ్యుల చేర్పులకు 26 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిపై కసరత్తుచేసి సంక్రాంతి నుంచి కొత్త కార్డులు పంపిణీ చేయనున్నారు. గతంలో ఉన్న మార్గదర్శకాల్లో మార్పులు, చేర్పులు చేసి, క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొని డిజిటల్ కార్డులను పంపిణీకి చర్యలు చేపట్టనున్నారు.

### 30న క్యాబినెట్ భేటీ

రాష్ట్ర మంత్రివర్గం ఈ నెల 30న సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో ఈ భేటీ నిర్వహించనున్నారు. ఇటీవల తన పుట్టినరోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్టకు వెళ్లి.. లక్ష్మీనరసింహస్వామిని దర్శనం చేసుకున్నారు. యాదగిరిగుట్టకు బోర్డును ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. 20 మందితో బోర్డు ఏర్పాటుచేయాలని ఇప్పటికే ప్రాథమిక నిర్ణయం తీసుకోగా.. మంత్రివర్గ సమావేశంలో చర్చించి బోర్డు ఏర్పాటుకు ఆమోదముద్ర వేయనున్నారు. అదే క్రమంలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, వ్యవసాయ యాంత్రీకరణ.. తదితర సంక్షేమ పథకాలపై కేబినెట్ భేటీలో చర్చించనున్నారు.

# మరో శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం..

హనుమకొండ : నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు ఇవాళ(సోమవారం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు.

### ప్రేమ ,ఆప్యాయతలతో ముందుకు పోవాలి...

సిద్దిపేట జిల్లా : మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ(సోమవారం) పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. తమ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుందని అన్నారు. భవిష్యత్‌లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు.



హుస్నాబాద్‌లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ల గౌరవాన్ని పెంచేలా.. వారికి భవన నిర్మాణ స్థలం అప్పగించాలని అన్నారు. మత విశ్వాసం ఏసుప్రభువు ఆలోచన విధానమని ప్రేమ, ఆప్యాయతలతో తమ ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువును వేడుకుంటున్నానని చెప్పారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# న్యూఢిల్లీలో ఎన్డీయే నేతల బేటీ..

# హాజరుకానున్న సీఎం చంద్రబాబు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: మరికొద్ది మాసాల్లో ఢిల్లీ, బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగనుంది. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు సమావేశం కానున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో వీరంతా భేటీ కానున్నారు. రేపు మధ్యాహ్నం 12 గంటలకు లేదా సాయంత్రం 4.00 గంటలకు వీరు సమావేశమయ్యే అవకాశముందని బీజేపీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సమావేశానికి టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు సైతం హాజరుకానున్నారు. అందుకోసం మంగళవారం రాత్రి 7.30 గంటలకు ఆయన ఢిల్లీ చేరుకోనున్నారు. అయితే ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్నికలు, దేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలుతోపాటు పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా చోటు చేసుకున్న ఘటనలు, తదుపరి కార్యాచరణపై ఎన్డీయే నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది. అలాగే జమిలి ఎన్నికల బిల్లు, ఎన్నికల సంఘం తీసుకు వచ్చిన నూతన సంస్కరణలపై సైతం చర్చించే అవకాశముందని సమాచారం. మోదీ సారథ్యంలో ముచ్చటగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు అయింది. అనంతరం మూడోసారి ఎన్డీఏ నేతలు బుధవారం న్యూఢిల్లీలో భేటీ కానున్నారు. అదే విధంగా మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల అనంతరం తొలిసారిగా.. ఈ నేతలు సమావేశం అవుతున్నారు. ఇక ఢిల్లీ, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నత తరుణంలో.. ఆయా రాష్ట్రాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సైతం ఈ భేటీలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు చర్చించనున్నాయి. మరోవైపు ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు నిరసన కొనసాగుతోంది. దీనిపై చర్చించే అవకాశాలున్నట్లు సమాచారం. ఇంకోవైపు డిసెంబర్ 25వ తేదీ. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయ్ జయంతి. ఈ సందర్భంగా న్యూఢిల్లీలోని ఆయన సమాధికి సమీపంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ



కార్యక్రమం ఉదయం జరుగుతుంది. అనంతరం ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు సమావేశం కానున్నారు.

### రేవతి భర్తకు ఉద్యోగం..

### దిల్ రాజ్ కీలక ప్రకటన

### బెలగావి వేదికగా

### సీడబ్ల్యూసీ సమావేశాలు

ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో పలు విడతలుగా లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ 240 స్థానాలను గెలుచుకొంది. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు టీడీపీ, జేడీ (ఎస్), జేడీ (యూ), లోక్ జన శక్తి (రామ్ విలాస్ పాశ్వాన్) తదితర పార్టీల మద్దతు తీసుకుంది. దీంతో మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఇక ఈ ఏడాది ఎనిమిది రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బీజేపీ భాగస్వామ్య పక్షాలు విజయం సాధించిన సంగతి తెలిసిందే.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710